బలివాడ వారి కలం నుంచి వెలువడిన గిరిజనుల జీవిత గాథ!

**ఈ "సమర్‌ఘుండి పర్బత్" మీద యెప్పుడో ఈ ప్రాంతపు వీరులు శత్రుసేనలను తరిమారట !**

ఈనాడు సోము కొండవార చెవులపిల్లిని తరుముతున్నాడు. కుదించుకపోతున్న కళ్ళన్నీ విడివడుతున్నాయ్.

ఎండలో వేడెక్కిన కొండరాళ్ళ అట్టల్లాంటి పాదాలను చురకపెట్టలేకపోయాయ్. కవ్వించి కవ్వించి చెవులపిల్లి ఒక తుప్పలో దూరిపోయింది. అదరినా కదల్లేదు పిల్లి. ఒంటరివాడు. ఇంకొకరిని పిలవడం యిష్టంలేదు. తుప్ప చిన్నదికాదు. ఒకవేపు నిల్చుంటే, పిల్లి రెండోవేపు నించి జారిపోగలదు. చెవిలో దోపిన కాల్చిన చుట్టను తీశాడు. గోచిలో దోపిన అగ్గిపెట్టెను తీసి చుట్ట వెలిగించాడు. చిన్న మంటచేసి ఒక వేపు తుప్పను ముట్టించాడు. ఎండతోపాటు వెర్రిగాలి వీస్తోంది. ఒక గబగబ నడచి కర్రను పట్టుకుని పరుగెత్తాడు. ఆ చెవులపిల్లికీ తప్పించుకోవడం తెలుసు. కొండ దిగిపోతుంటే సోము కొండ యెక్కినంత సులువుగా దిగలేకపోతున్నాడు. చిన్న చిన్న రాళ్ళే కాళ్ళల్లో పడి తను జారిపోడానికి కారణమౌతున్నయ్. కనికరంలేని ముళ్ళు యిక్కడా అక్కడా గుచ్చుకుంటున్నాయి. ఎదరగా గెంతుతూ దిగుతున్న చెవులపిల్లి కనిపిస్తుంటే వదిలేస్తాడా? దిగుతూ జారిపోయాడు. వెంటనే లేచి ఒకసారి కర్ర విసిరినా అది తప్పించుకపోయింది.

చూశాడు. అల్లంత దూరంలో రావిచెట్టు. దానిక్రింద పశువులు విశ్రాంతి తీసుకుంటున్నాయ్. ఆ చెట్టుక్రిందే బొమ్మల్లా పాతిపెట్టిన రాతిపలకలు – అటువేపు వెళ్లాడు. ఆవులూ. దూడలూ, పోతులూ, గేదెలూ, ఒక వేపు మేకలూ, గొర్రెలున్నయ్. తను దాని నీడలో దొర్లడానికి జాగా మిగిలివుంది. అది అంత పెద్ద రావిచెట్టు. ఆ పచ్చదనంతో నిండిన ప్రతి ఆకు విసనకర్రయై గాలిని సృష్టిస్తోంది. చెట్టు గొడుగులా పొద్దును అడ్డుకుంది. తలెత్తి చూశాడు. ఎండను మ్రింగి పచ్చబడ్డ ఆకులు వెర్రిగా

# చైత్రపర్వం

## బలివాడ కాంతారావు

వేపు మంటపెట్టి, రెండో వేపు వెళ్ళి కర్ర పట్టుకుని నిల్చున్నాడు. చెవులపిల్లి అటు రాగానే దభీమని కర్రతో ఒకే దెబ్బ వేసే తీరులో నిల్చున్నాడు.

ఎన్నాళ్ళకు వేట! ఎన్నాళ్ళకు మళ్ళీ తను వేటగాడనయ్యానన్న గర్వం! శరీరమంతా కారుతున్న చెమటను తుడవలేదు. నెత్తిమీద వున్న చిరిగిన గుడ్డ ఎండవేడిని ఆపలేకపోతోంది. కొప్పులో వూరిన చెమట ముఖంమీదనించి కారి కళ్ళల్లోకి జారుతోంది. ఓ క్షణంలో కళ్ళముండి చూపుపై తెరపడింది. ఆ క్షణంలోనే చెవులపిల్లి ఒక్క ఎగురు ఎగిరి తనముందు నించే పోయింది. విసరిన కర్ర కొండరాయికి తగిలి కిందికి జారింది.

కొండ దిగిన చెవులపిల్లి యెండకు బీటలు దేరిన పొలాల్లో పడింది. సోము వెంట తరిమి తరిమి అలసిపోతున్నాడు. తన గ్రామ శివార్లలో తనను త్రిప్పించి యిదో ఆటలా తీసుకుని దగరలోవున్న యింకో కొండ యెక్కి ఆ తుప్పల్లో దాగుండిపోయింది. సోము ఆ కొండ యిక యెక్కలేనని అనుకున్నాడు. బాగా అలసిపోయాడు. తల మీదగుడ్డ తీసి ముఖం తుడుచుకున్నా చెమట కారిపోతోంది. నడినెత్తి మీదనున్న పొద్దు నిర్దాక్షిణ్యంగా తన ముడతలుపడుతున్న చర్మాన్ని చుర చుర లాడిస్తోంది.

దగరలో నీడ వుందేమోనని చుట్టూ

కదలుతున్నయ్. పయసులో ఈ చెట్టెక్కి కూర్చునేవాడు. ఆ రోజుల్లో ఆకాశం అందినట్లే అనిపించేది. ఇప్పుడు ఆకాశం దూరమైనట్లే అన్నీ దూరమై పోతున్నాయన్న బాధ! మొండిగా నిల్చున్న రాళ్ళను చూసి ఒక మ్రొక్కు మొక్కాడు. వాడి నమ్మకం ప్రకారం ఆ రాళ్ళలో తన చచ్చిపోయిన పెళ్ళం "పర్బతి" దేవతై దాగుంది.

వీచిన గాలితో కాస్సేపటికి శరీరంపై పూరిన చెమట యింకిపోయింది. రేగిన తలపులతో పూరిన కన్నీటిని గాలి యెండబెట్టలేకపోయింది. మౌనంగా చెట్టు క్రింద నేలపై దొర్లుతున్నవా డొకసారి పక్కకు తిరగానే కళ్ళల్లోనించి రెండు నీటి బిందు



విరామం

ఫోటో . రాజకుమార్ బాబు, విజయవాడ

వులు రాలాయి. ఒక బిందువు చెక్కిలిపై బడింది. ఇంకొకటి ఆ పొడుగాటి ముక్కుపై పడింది. కళ్ళు విడచిన కన్నీటికి హృదయ ఘోష లేకపోగానే యింకిపోయి నామ రూపాలు లేకండాపోయింది.

సోముకు వయస్సెంత అని అడిగితే చెప్పలేడు. ఎక్కడ పుట్టాడు? ఎక్కడ పెరిగాడు? ఎక్కడ బుగ్గవుతాడు? అని ప్రశ్నిస్తే వాడికి ఒక్క పేరే తెలుసు. రాజపొలమా గ్రామం. అదెక్కడుందని అడిగితే సమరముండి పర్వత్ పాదాల దగ్గర అంటాడు. సమరముండి పర్వత్ ఎక్కడంటే.... ఏ శిఖరంమీద ఎత్తయిన మర్రిచెట్టుందో అదే అదే. సమరముండి పర్వత్ అదే తెలీదా? అలా ప్రక్కకు వాలి అటువేపు చూడగానే ఆ కొండ-ఆ కొండపై పాతుకుపోయి విచ్చలవిడిగా కొమ్మలను కదల్చ గలిగిన ఆ మర్రిచెట్టు అనిపించగానే చప్పున లేచి కూర్చున్నాడు. తన చిన్నతనంలో ఆ వూర్లో వాళ్ళు దాన్ని "పెద్ద చెట్టు" అనేవారు. మరి కొందరు "ఈ వూరికి గాలి యిస్తున్న చెట్టు" అనేవారు. అక్కడే రాత్రుళ్ళు గ్రామదేవతలు మూగి మనల్ని రక్షిస్తుంటాయి అని నమ్మేవారు. తను నూనూగు మీసాల వయసులో ఒక గొప్ప ఘన కార్యం చేశాడు. అంతవరకూ తన పేరు "సోము." ఆ వూర్లో యెందరో సోములున్నారు. సోమవారం పుట్టిన వాళ్ళందరూ సోమూలే. తనని తన తెగబట్టి "సోము గదబ" అని పిల్చేవారు. "సోము గదబ" అని తన్ను పోల్చుకున్న వాళ్ళొక్కసారి ఈ ఘనకార్యం చెయ్యగానే అంతా తనను "సోమూ కొరాపుట్" అని పిల్చారు. ఇప్పుడు ఈ సోము "సోమూకొరాపుట్" గానే అందరికీ తెలుసు.


ఆ మర్రిచెట్టు నాటినించే కొరాపుట్ మర్రిచెట్టయిపోయింది. ఆనాడు యెవరూ యెక్క కూడదన్న ఆ మర్రిచెట్టు తను ఒకనాడు యిలాంటి ఎండప్పుడే సాహసించి ఎక్కితే-ఎల్లప్పుడూ పొద్దుగ్రుంగుతుందే. అటువేపు చూడగా చూడగా – ఒక వింత కనిపించింది. పాకలు కావవి. పెద్ద పెద్ద యిల్లే- చిన్న గుట్టమీద పెంకుటిల్లు- అదిగో "కొరాపుట్" అని అరిచాడు. అంతవరకూ ఆ వూళ్ళోవాళ్ళు కొరాపుట్ గురించి వినడమేగానీ చూడలేదు. ఈ సోము ధర్మమా అంటూ కొందరు ఆ చెట్టెక్కి కొరాపుట్‌ని చూశారు. ఇంత మందికి కొరాపుట్ దర్శనం చెయ్యించగలిగిన సోము ఆ వూరికి ఆ నాడు వీరుడైపోయాడు.

ఈ క్షణంలో ఆ చెట్టు వేపు చూస్తుండగా వచ్చే సంతోషం, గర్వం, యిటు తిరిగి యింకో కొండ వేపు చూడగానే పోయింది. చెవులపిల్లి అంటే 'ఛీ' అని దాన్ని వయసులో వేటాడేవాడే కాదు. తను దుప్పిని చంపి ఒక్కడే భుజాన వేసుకుని వచ్చేవాడుకదా! అలాంటిది చెవులపిల్లికి పనికివచ్చేను కాదే అన్న బాధ గుండెల్లో పొడుస్తోంది. ఈ కొండ యేమాత్రం? ఇదే ఎక్కలేకపోయాను! ఆయాసం తగ్గింది- కానీ ఆకలి వేస్తోంది. ఏముంది? ఏ ముంది?" ఇటూ అటూ చూశాడు. దక్షిణవేపు, ఖటియారఘు పొలం మధ్యలో మామిడిచెట్టు. చెట్టుక్రింద ఇన్ని కాయలు రాలివున్నయ్. లేచి నాలుగడుగులు వేసి "అది పరాయిసొత్తు. ఈ పశువులే అవి ముట్టలేదు. ఆకలితో నీతి తప్పుతానా?" అని ఆ నడక పడమరవేపు సాగించాడు. వంద అడుగులు దాటాక ఒక లోతు జాగా తగిలింది. ఆ గట్టువెంట వెళ్తే ఒక చిన్న నీటిజల. ఆ నీరు కొబ్బరి నీరులా తియ్యగా వుంది. అందులో ఆహారం వుందెమో కడుపునిండినట్లే అనిపించింది. కాళ్ళు, చేతులు, ముఖం ఒళ్ళంతా కడుక్కున్నాడు. మరిరెండు దోసుల్ల నీరు తాగాడు. ఆకాశంవేపు చూస్తే అంతభీకరమైన పొద్దుకు సవాలు చేస్తున్నట్లు అంత కైవారంలో నున్న చిన్న మేఘం. తెల్లని మేఘం నల్లని మచ్చగా మారుతోంది. గ్రహణం పడుతున్న సూర్యునిలా ఆ మేఘం కనిపిస్తోంది. పొద్దు ఎన్నడూ కైవారంలో యెదగదు. ఈ మబ్బు యింతది అంతె ఆకాశమంతా



ఆవరించి వానజల్లు కురిపిస్తుంది। అలా నోరు ఆవలించి ఆ మబ్బువేపు చూస్తుంటే అది పెరుగుతూ కదులుతుంటే దాని ఛాయ లోనే తనూ తూర్పువేపు కదిలాడు. అది పరుగెత్తి కొండమీదకు పోతోంది. కొండ ఎక్కాడు. ఆ తుప్పలు కదిపాడు. కర్రతో కొట్టాడు. కేకలువేసి అదిరాడు. చిన్న శబ్దం. "తస్సాదియ్యా- చెవులపిల్లి యిందులోనే యింకా వున్నాది. దీన్ని చంపాల; ఎన్నాళ్ళయి వూరి కనికరానికి బతుకుతాను. ఊరికేమీ ఇవ్వలేదు. ఈ చెవులపిల్లిని యిక్కడే కాల్చేసి వూర్లో గర్భిణీతోవున్న ఆడాళ్ళకైనా యింత మాంసంయిస్తే వాళ్ళనోట్లో వూరుతున్న ఉమ్మికు కొత్త వుపశమనం కలుగుతుంది. పుట్టే పిల్లలు నోటిలో తేప కార్చరు. ఇంతకన్నా తను వూరి కింకేం ఉపకారం చెయ్యగలడు?"

చుట్టూ ప్రదక్షిణ చేస్తూ అదరుతుంటే తుప్పలో కదలుతున్న చెవులపిల్లి రంగులు మారుస్తోందన్న వూహతో హాస్యాలా




డటం మొదలుపెట్టాడు.

"ఈ జన్మలో నాకు లొంగి పో; వచ్చే జన్మకి నిన్ను పెళ్లాడతానులే" అని చమత్క రించాడు. ఆఖరికి విసిగెత్తి తుప్ప మీద కర్రతో బాదగానె రుయ్ మని ఒక పాము బయటకు వచ్చింది. ఒక్క గెంతు గెంతే సరికి చేతిలోని కర్ర జారి దిగువకు దొర్లి పోయింది. పరుగెత్తుకుని కొండ దిగి పోయాడు. తూరుపు ఆకాశంలో ఆ పాము లాంటి మెరుపు మెరిసింది. పశువులు లేచాయి. పశువుల కాపరి బుద్ధుగాడు వూరివేపు పశువులను తోలు తున్నాడు. అలా తోలుతుండగా ఒక్క వురుము వురిమింది. బుద్ధు వెనుకకు తిరిగి చూసి ఒక్కగెంతు గెంతి వూరివేపు పరి గెత్తాడు. ఎవరో శత్రువు వెంటతరిమి నట్లు పరుగెత్తిపోతున్నాడు. బాణందూసుకు పోయినట్లు పోయాడు. ఈ బుద్ధుగాడు బుధ వారం పుట్టాడు. బుద్ధి బుర్రలో చోటు లేనంతగా పెరిగిపోయి ముక్కలై పోయింది. కాకపోతే మతి తప్పిన వాడిలా పరుగెత్తుతాడేమిటి?

సోము సొమ్మసిల్లిపోయినట్లే నడుస్తు న్నాడు. ఈ ముసలితనంలో ఘనకార్యం చెయ్యడానికి పోతే విషం కక్కే పాముకు జడిసి పరుగెత్తవలసివచ్చింది. చైత్ర పర్వదినాన పుట్టిన తను గొప్పవాడౌతాడని తన చచ్చిన తల్లి అంటుండేది! ఏదీ గొప్ప? శక్తివున్న వాడు ఎలానూ చేసి చూపిస్తాడు. అందులో గొప్పేముంది? శక్తి లేనోడు చేస చూపిస్తేనే గొప్ప — వాడినే వీరుడనాలి. ఈ ముసలికాలంలో ఆ పేరు తెచ్చుకోని జన్మయేమిజన్మ? ఏదో ఒకటి చేసేయాలంటే యేమీ చెయ్యలేక పోతున్నాడు. ఓడిపోయిన భటుడు దిగు లుతో యింటికి చేరుతున్నట్లు మేకల వెంట మేకలా గ్రామంవేపు నడుస్తున్నాడు. తల వంచుకుని లజ్జతో నడుస్తుంటే డప్పులశబ్దం వినిపించింది. ఈ వెర్రిన బుద్ధుగాడు తను చెవులపిల్లిని వేటాడాడని అబద్ధం చెప్పాడా? తను వీరుడనని వీళ్ళుస్వాగతం పలకడానికి బాజా భజంత్రీలతో వస్తున్నారు! వూరు వూరంతా ఆడా, మగా, పిల్లలూ అంతా గెంతుకుంటూ, నాట్యం చేసుకుంటూ వస్తున్నారు. "ఎంత పొర పాటు. అయ్యో! ఆ పామునైనా చంపాను కాదే! పాముని చూసి జడిసిపోయి తడబడి పోయాను. పోనీ ఒక తొండనైనా చంపాను కాదు! ఏదో ఒకదాన్ని చంపాలి. ఇదిగో దీన్ని వేటాడానని చూపించాలి. దేన్ని-దేన్ని" ఊరివాళ్ళకు తనకూ దూరం దగ్గరౌతుంటే బేజారెత్తిపోతు న్నాడు. కళ్ళు తిరిగి పోతున్నయ్. కళ్ళల్లో నీరు తిరిగిపోతోంది. కంటి కేదీ కనపడలేదు. పోనీ ఒక కప్ప - ఒక యెండ్రకాయ - ఒక మండ్ర గబ్బ - కనీసం ఒక ఏదు - ఏదీ కనబడలేదు - వాళ్ళు దగ్గరౌతున్నకొద్దీ గరిడీలూ, సాములూ చేస్తూవస్తున్నారు. ఏదీ తేలేదని ఆ కర్రలతో తన్ను బాదేస్తారు. "భగవా! ఈ బుద్ధూ వెదవ యెంతపని చేశాడు? ఏం చేస్తాను? ఏం చేస్తాను?" అంటూ హాస్యానికైనా వయసు వరసలు చూడాలికదా? యింకేమీ తోచక వెనుకకు పలాయనం చిత్తగించాడు. మళ్ళీ ఆ చెట్టు. పరిగెత్తు తూనే చెట్టుక్రింద రాళ్ళకొక మొక్కు మొక్కాడు. తన వెంట మనుషులు పరు గెత్తుతున్నట్లు పాదాల చప్పుడు వినిపిస్తు న్నది. కాళ్ళు వణికిపోతున్నాయ్. ఇంక అలసిపోయి క్రిందపడిపోతాడు. అలాం టప్పుడు ఆ మసక కళ్ళకు ఒక ముఖం చూచాయగా కనపడింది. తనను పాము వెంటాడిన కొండ ప్రక్కనించే ఒక యౌవ్వనుడు వస్తున్నాడు. వాడి భుజం మీద వేటాడిన అడివి పందిని మోసుకు వస్తున్నాడు. వాడు దగ్గరయ్యేసరికి సోము కళ్ళల్లోని మబ్బుతెర తొలిగిపోయింది. ఆనందంతో కళ్ళు చుక్కల్లా మెరిసి పోయాయ్. ఇంకెవడు అంత సాహసం చెయ్యగలడు? రెండు రాత్రులు మాటుకాసి ఈ అడవి పందిని చంపి యింత దూరం గట్లూ, పుట్టలూ, కొండలూ, కోనలూ దాటుకుంటూ మోసుకుని ఎవడు రాగలడు? బలానికీ, నీతికీ, న్యాయానికీ అన్ని సుగు ణాలకు ఆ చుట్టు పేరుపడ్డ వాడింకెవడు? తన ఏకైక పుత్రుడు. మంగళా! తను వేటాడలేకపోయినా తన రక్తం ఇంకో రూపుతో వెలసి వేటాడి సాధించింది! తనే సాధించినట్లు గర్వంతో తనవేపు చేరుతున్న వూరి ప్రజవేపు తిరిగాడు. ఆ మేళ తాళా లతో, నృత్యాలతో, ఆహ్వానం అందు కుంటూ, తనూ వాళ్ళల్లోచేరి గ్రామం చేరు కున్నాడు.

ఊరి మధ్యలో పందినికాల్చి— ఆ రాత్రి వూరంతా ఆ మాంసం తిని, తాగి, యౌవ్వ నంలో వున్న ఆడా, మగా రెండు జట్లుగా మారారు. రెండు జట్లు రెండు వేపులనించి రెండు మహా సర్పాల్లా కదలుతున్నారు. సోము వాయిస్తున్న మద్దెల మోత లయ బద్ధంగావుంది. ఆడామగా అంతకన్నా లయ బద్ధంగా పాదాలూ, గొంతుకలూ కదుపు తున్నారు. పెనవేసుకోడానికి పరు గెత్తుతున్న పాముల జంటలా రెండు జట్లు కదులుతున్నాయ్. ఒకసారి హృదయాలు

దీపావళి శుభసందర్భమున
మా శుభాకాంక్షలు!



శ్రీ శ్రీనివాసా
టెక్స్టైల్సు
పవరుపేట,
ఏలూరు-2
ఫోన్ : 790.
ప్రొప్రయిటర్ :
మాజేటి
లక్ష్మీనరసింహారావు

నాణ్యమైన మడత మంచం
గుడ్డలు తయారుచేయుట
మా ప్రత్యేకత.

కంపించిన వేగంతో రెండు గుంపులూ కలిసిపోయాయి. ఓ క్షణం నిశ్శబ్దం. పాముల్లాంటి ఆడాళ్ళ నునుపైన శరీరాలు చెట్టంత మనుషులకు చుట్టుకున్నట్లున్నయ్. మళ్ళీ మద్దెల మోగింది. మేలుకోండి అన్నట్లు రణభేరి మోగినట్లు మ్రోగింది. విడిపోలేక విడిపోలేక జంటలు విడిపోతుంటే పాములు బారవిడిచినట్లు కట్టుకున్న చీరలు యెగిరిపోతున్నయ్. ఆకాశం గర్జించి ఈ అపురూపమైన అతివలను తాకాలన్న కాంక్ష వర్షమై దబదబ రాలింది.

## 2

సోము ఆలస్యంగా నిద్దరపోయినా మరుసటి రోజు తెల్లవారు ఝామునే లేచిపోయాడు. కాస్సేపు చుట్ట కాల్చుకుని లేచి సమరముండి పర్బత్ తూర్పు చివరకు వెళ్ళాడు. తెలతెలవారేసరికి సాలాబ్ చెట్టు మీదకు ఎగబ్రాకాడు. అక్కడనించి దిగువకు తూర్పువేపు చూస్తే యెర్రమట్టి దిబ్బలు. ఈదిబ్బలే ఒకనాడు ఆప్రాంతాన్నేలిన సవరరాజు కోట అట! మట్టిలో కలిసిపోయింది. ఈ దిబ్బల ప్రక్కనేవున్న బయలులో ఆనాడు సమరం జరిగిందిట! ఈ కోట ప్రక్కన వున్న ఈ 'సాలాబ్' చెట్టు వూరిపెద్దలు తనకు పెళ్ళయిన రోజున యిచ్చిన కానుక. ఈ చెట్టు వాడిని పోషిస్తోంది.

చెట్టుకు కట్టిన కుండదింపి ఖాళీకుండకట్టేసరికి తూర్పుపొద్దు ఒక్కసారి తొంగి చూసింది. తను నిండుకుండతో కిందికి దిగేసరికి యేదో బలమైన చేతితో విసరిన అగ్నిగోళంలా ప్రొద్దుపైకి లేచిపోయింది. భుజం మీద కర్రకు కుండను వ్రేలాడగట్టి నడుస్తూ ఆగి. పారుతున్న చిన్న కాలవ ఒడ్డున పళ్ళు తోముకున్నాడు. వయసు ముదిరినా పళ్ళన్నీ రాలలేదు. అలా తిన్నగా కొండ ఎక్కి కొరాపుట్ మర్రిచెట్టుక్రింద కూర్చున్నాడు. కుండలోని కల్లు గడగడ ఒకసారి తాగి "చెట్టు ముదిరినా దీని తస్సాదియ్యా – రుచి తగ్గలేదు." ఇంకోసారి మళ్ళీ గడగడ తాగి "ఇలాంటి పానకం ఇంకో చెట్టు ఇవ్వదు."

ఈ చెట్టు- ఈ సాలాబ్ చెట్టు సరిగ్గా తన పెళ్ళినాడు తనదైంది. ఈ చెట్టు వయసు తన పెళ్ళాం వయసు ఒక్కటేమో! ఈ చెట్టూ, ఆ పెళ్ళాం "పర్బతీ" తనక్రింద యింతంత సేవ చేశారా? ఈ రెండూ నిత్యం సత్యం అనుకున్నాడు. వెనుతిరిగి చూస్తే ఎక్కడ పెళ్ళాం శవాన్ని దహనం చేశాడో ఆ ప్రదేశం కనిపిస్తోంది. గడచిన దినాలన్నీ ఒక్క రోజై అన్నీ ఈ నాడే యిప్పుడే తన కళ్ళయెదట జరుగుతున్నట్లు కనిపిస్తున్నయ్. "పర్బతీ" తన యింటికొచ్చేసరికి పంద్రెండు గంటలైనా నిండి వుండవు. ఆ వయసులో చీరకట్టుకుని హుందాగా నడిచేది. సోము అదృష్టం అన్నారు. ఏ వనదేవతో వచ్చిందన్నారు. పెళ్ళికాగానే ఆచారం ప్రకారం వేరే కాపురం. అన్ని పనులూ అంత చిన్న వయసులోనే చేసుకునేది.

కళ్ళల్లో నీరు తిరగకుండా ఆపుకోలేకపోయాడు. ముఖం యిటు త్రిప్పి చూస్తే ఎవరో మనిషి తెల్లని పంచె కట్టుకుని చారలచొక్కా వేసుకుని వెళ్ళిపోతున్నాడు. త్రోవతప్పి ఈ కొండ మార్గం పడ్డాడేమో! ఇక్కడనించే "ఎటు వెళ్తున్నావు బాబూ" అని కేక వేశాడు. వాడికి వినిపించనట్లుంది. అలాగే గబగబ పోతున్నాడు. బహుశః తన భాష అతనికి అర్థం కాలేదేమో? పోనీ తన కేక వినిపించినా ఇటు తిరిగేవాడు. అంత గట్టిగా అరిచాడే! చెముడేమో? త్రోవతప్పకుండా ఆ మనిషి వెళ్ళడం చూసి "హమ్మయ్య – పరవాలేదు– బల్దా గ్రామంకు వెళ్తున్నాడేమో? "కోలాబ్" నది దాటి వెళ్ళాలే....

ఆ మనిషి గుట్ట చాటుకు వెళిపోగానే కుండలో మిగిలిన దానిలో కొసరి తాగాడు. నిల్చొని చుట్టూ చూసి గొణుక్కున్నాడు- "నా చిన్నప్పుడూ అలాగున్నాది. ఇప్పటికీ అలాగే వున్నాది. ఈ కొండ ఎదగలేదు. ఈ చెట్టు ఎదగలేదు. ఈ పాకలు అలాగే వున్నాయి. మనుషులు మారలేదు. ఏదీ మారలేదు" అంటూ పశ్చిమవేపు తిరగ్గానే-

"అదిగో కోరాపుట్ – అది మారింది" ఇప్పుడు కొరాపుట్ చూడ్డానికి తను చెట్టు యెక్కనవసరంలేదు. ఇక్కడ ఈ చెట్టు క్రింద పడుకుని చూస్తే కొరాపుట్ గుట్ట మీద లేచిన మూడంతస్థుల యెరుపు రంగు భవనం కనిపిస్తోంది! అలాంటి భవనాలున్న కొరాపుట్ తను చూడలేదు. ఇప్పుడు చూడ్డానికి వెళ్తే తనను కొండనించి వచ్చిన జంతువులా చూడరూ? తన మీద రాళ్ళు రువ్వరూ! వీళ్ళని చూసి యిక్కడ



హరిణముతో హరిణేక్షణ

చిత్రం : గౌస్‌బేగ్, గుణదల

జంతువులెలా భయపడుతున్నాయో, వాళ్ళని చూసి తనలా భయపడడూ?

ఒక చోటకూర్చో బుద్ధిపుట్టడంలేదు. చెట్టెక్కాడు. గుట్టప్రక్కనున్న పొలంలో పోతులజతతో ఒకడు పొలం దున్నుతున్నాడు. అదిగో పొలం ఒడ్డునే వున్నది "సాలాబ్" చెట్టుకదూ! యిటు గుటమిద తుప్పలుయెదిగినా అంతయెత్తుకుయెదగలేక పోయాయ్. ఆ చెట్టు, దాన్ని ఆనుకున్న పొలం తన కొడుకుది. మంగళ్ పొలంలో దున్నుతున్నాడు. తెల్లవారు ఝామున పోయాడు. ఎండపండి చెమట కారిస్తే తప్పా! చెమటతో తడిచిన మన్ను సత్తువ యింక దేనికీ వుండదట! కొరాపుట్ బిడ్డలు కొడుకును చూస్తూ కాస్సేపు మురిసి పోయాడు.

ఇటు తిరిగితే "కొలాబ్" నది కనిపిస్తోంది. చిన్నదైనా వేసవిలోనూ నది పారుతోంది. దిగుపకు దిగి చెట్టుక్రింద చేరబడ్డాడు. ప్రక్కనే వున్న కల్లుకుండ నించి నోరు తడుపుకుంటున్నాడు. గడచిన రాత్రి మద్దెల వాయించాడేమో సరిగ్గా నిద్దర లేదు. అలా నడుం వాల్చాక నిద్దరవచ్చింది. తెలివి వచ్చేసరికి పొద్దు తిరిగి పోయింది. మెల్లగాలేచి కాస్సేపు ఆవులింతలు తీశాడు. కలు కుండలో మిగిలిన ఒక్కొడూ వేసుకుని మెల్లగా కొండ దిగుతుంటె వుదయం వెళ్ళిన చారల చొక్కా వేసుకున్న మనిషే తిరిగి వస్తున్నాడు. ఈ కొండ త్రోవ దాటి రెండో వేపు వెళ్ళాలి కదా! ఆ త్రోవలోనే నిల్చున్నాడు. అతగాడు గబగబ నడుస్తున్నాడు. ఎంతో ఆతృతగా వస్తున్నాడు. అక్కడే నిల్చున్న తన వేపు చూడకపోతే "బాబూ" అని పిల్చాడు. ఆగాడు. వీడికి చెముడులేదు. వీడకి తన భాష తెలుసు. తనెవరో ఎలా చెప్పుకోవడం? సోముఅంటే ఏం విలువ వుంటుంది? తను ఒకప్పుడు సాధించిన ఘన కార్యం చెప్పుకుంటె తన మాటకు విలువ యిస్తాడు. ఇలా అనుకుని కర్రతో ఆ మర్రి చెట్టువేపు చూపిస్తూ.

"చూశావా ఆ చెట్టు–?"

"చూశాను. మర్రిచెట్టు"

"అక్కడనించి చూస్తే కొరాపుట్ కనిపిస్తాది."

"ఓష్–అంతేనా? మాది కొరాపుట్టే" అన్నాడు.

"హాఁ – మీది కొరాపుట్టా....?" అని దేవలోకపు మనిషిని చూసినట్లు వింతగ చూసి –

"నీది కొరాపుట్టే-ఎన్నాళ్ళకు కొరాపుట్ మనిషిని చూశానూ? అక్కడ నీకు యిల్లు వాకిలీ, పిల్లా, జెల్లా"

"ఇల్లుంది-పిల్లలున్నారు"

"ఇటు బిల్లా యెల్లావా?"

"హాఁ"

"అక్కడెవరున్నారు?"

"నువ్వు రాజపొలమా మనిషివేనా?"

"అవును"

"మంగళ్ గదబని యెరుగుదువా?"

"వాడు నా కొడుకే!"

"నీ కొడుకా?"

"హాఁ-నా కొడుకే!"

"అయితే నాకో చిన్న సాయం చేసిపెట్టు. ఏదో యిచ్చుకుంటాను" అంటూ వెంట పడ్డాడు. అలా వూరివైపు నడుస్తూనే "సాయం చెయ్యమన్నా వెప్పుడో. నా చుట్టానివై పోయావు. చుట్టం దగ్గర అమ్మో ఏది పుచ్చుకున్నా తలవంపే!"

"మంగళ్ నీ స్వంత కొడుకేనా?"

"హా– నా స్వంత కొడుకే: ఒక్కడే."

"నిన్ను వాడు బాగా చూస్తాడా?"

"కొడుకు తండ్రిని చూడ్డమేమిటి?" 'అవ్వ' అంటూ నోరొకసారి మూసుకుని "తండ్రి తన సుఖానికి పాపం చేస్తే పుట్టిన వాడు కొడుకు. కొడుకును అందుకే తండ్రి చూడాల. ఆడికి నచ్చిన దానికి అంత ఖర్చు పెట్టి పెళ్ళి చేశాను. ఆడికి పొలం యిచ్చాను. ఇల్లిచ్చాను."

"కాళ్ళకీ, చేతికీ అవుతాడని కదా కొడుకును కంటాం."

సోము చేతిలో కండలను చూపిస్తూ "ఇవి మెత్తబడినా లోపలున్న యెముకలెప్పుడూ మెత్తబడవు. వాడపెళ్ళితోవాడికీ నాకూ సమ్మంధం సరి– వాడి పెళ్ళంతో వాడిది వేరే కాపురం."

"ఒక్కడే కదా! నీ పెళ్ళం ఒప్పుకుందా?"

"అదేం చేసిందో దానికొడలూ అదే చేసింది. అది చిన్నవయసులో చేసే

కాపరం పెట్టింది. నా కొడలికి యిది రెండో కాపురం."

"మొదటి మొగుడ్ని వదిలేసిందా?"

"వాళ్ళ మతాలు పడాయి కావు. రెండు పంటలు దాటినా పిల్లా, పాపాలేరు. అందుకే ఆ మొగుడ్ని వదిలేసి నా కొడుకుని వల చింది."

ఇద్దరూ సఖ్యంగా వుంటారా?"

"ఏటిలా అడుగుతున్నావు?" విడాకులు పుచ్చుకున్న పెళ్ళికూతురు విలువ రెట్టింపని నీకు తెలీదా?"

"మీరు పిల్లల్ని కొనుక్కుంటారా?"

"మగాడు. మీసం గల మగాడు. ఎవడు? పెళ్ళికొడుకు. ఆడిని సుఖపెట్టే ఆడదాన్ని తయారు చేసిన పిల్ల తండ్రి ఋణానికి పుట్టాడా? దానికి పెంచిన ఖర్చు యిచ్చుకోవద్దా? ఆ ఖర్చు ఒక్కొక్క విడాకులతో రెండింత లౌతాది. అది పెళ్ళి కొడుకు ఇచ్చుకోవాలి!"

"అయితే నీ కొడుకు నీ కోడలు వెలి మొగుడికి వాడిచ్చిన దానికి రెండింతలు ఇచ్చుకున్నాడన్నమాట!"

"హాఁ – ఎంత ఖర్చు అయ్యిందో తెలుసా? పెళ్ళి కూతురి విలువ మూడు వందలు. మూడు పుట్ల బియ్యం. మూడు కావుళ్ళ సారా! ఒక ఎద్దు!"

"నాకు ముగ్గురు కూతుర్లు, వాళ్ళకు మొగుళ్ళను నేను కొనుక్కొండని. ఒక లక్ష రూపాయల ఖర్చు! కర్మ..."

"ఆ మొగుళ్ళు అంత డబ్బు పుచ్చుకుంటారా?"

"అది చాలదు. అందుకే నాకీ తాపత్రయం."

"కొరాపుట్ లో ఏం చేస్తున్నావు?"

"హోటలు...."


"అంటే...."

"తిండి....అంతా."

"ఆకలన్న పదుగురికి తిండి పూరకనే పెడుతున్నావు-ఎంత పుణ్యం బాబూ."

దీపావళి శుభాకాంక్షలతో






"తిండిని అమ్మి- లాభం లేకుండా వ్యాపారం చేస్తే దివాలా యెత్తనా?"

"కొరాపుట్‌లో తిండిని అమ్ముకుంటారా బాబూ?"

ఇంతలో ఊర్లో కొచ్చేశారు. ఊరి మధ్యలో నిల్చొని "కొరాపుట్ నించి మనిషి వచ్చాడని" ఆ మనిషిని తెచ్చిన వాడు తనే నని గర్వంగా అరుద్దామనుకున్నాడు. ఇంత వరకు విన్నదాన్నిబట్టి అలా అరవకూడదని నోరు నొక్కుకున్నాడు. కొడుకు యింటికి వెళ్ళి కోడలితో "మంగళ్ కొసం కొరాపుట్ నించి వచ్చాడు" అన్నాడు.

కోడలు "చొంప" చూలాలు. ఆ అతిధిని తుంగచాపమీద కూర్చోబెట్టి సిలవరి గ్లాసుతో నీరు అందిచ్చింది. పూరిఇల్లు చిన్న ఇల్లయినా మట్టి గోడలు పేడతో అలికి సున్నంతో ముగ్గులు పెట్టివున్నాయి. తను నీరు తాగాక "పొలంలో వున్నాడు. పొద్దు వాలితేగానీ రాడు. ఈ బాబు దూరాభారం నించి వచ్చాడు. ఎల్లి తీసుకొస్తాను" అంటూ గబగబ పొయ్యి వెలిగించి కుండలో నీరు పెట్టి మరీ కదలింది. సోమూ వద్దనలేదు. ఆ వచ్చిన వ్యక్తి ఆతృతకొద్దీ కాదనలేదు.

"పద నా యింటికి" అన్నాడు సోము. తన పాకదగ్గరకు తీసుకువెళ్లాడు. వంగి అరుగుమీద కూర్చున్నాడు.

"నీ పెళ్ళం యేదీ ?"

"నా పెళ్ళమా....?" సోము కళ్ళు ఒత్తుకున్నాడు.

"ఎన్నాళ్ళయింది పోయి.... ?"

"ఈ ముసలి కాలంలో నన్ను వదలిపోయి రెండు పంటలైనాది. బతికినన్నాళ్లు నా సేవ చేసింది. ఒంట నిమ్మళం లేకపోతె మంత్రాలెయ్యించాను. పూజలు పెట్టించినాను. వైదుగుడు నోటిలో మందేసినాడు. చెప్పి చెప్పి పోయింది. అది పోయినా యెంట యెంట పడినట్లే వుంటాది."

"ఎక్కడా యేదీ దాచుకోలేదే -కొడుకు పండించింది నీకు భాగం యివ్వడా?"

"దాచుకోవడమా? నిన్న రాత్రే వర్షం పడిందా? చైత్ర పర్వం వచ్చేస్తోంది. నా మనుమడు నాలాగే చైత్ర పర్వంలో పుట్టాడు. అప్పుడే పొలంలో నాగలు మొనపెట్టాం. నాగలి మొనపెట్టేసరికి ఇంట్లో యేమీ మిగలకూడదు. కొడుకుది ముట్టుకుంటె దొంగతనం చేసినట్లే లెఖ్ఖ. నాది




నాదే- వాడిది వాడిదే. అవసరం వస్తే అంతా వూరిదే."

సగర్వంగా చెప్పుకున్నాడు సోము. కొడుకు యింటికి వచ్చేవరకు ఈ కొరాపుట్ మనిషి చెప్పినమాట లెన్నో తనకు నచ్చలేదు. తను కనుగొన్న కొరాపుట్ యెంతో గొప్పదనుకుంటే యింత హీనంగా వుంది. అక్కడ మనుషులకు యిన్ని కష్టాలా ? అడుక్కుతినే బతుకులా, తను కొరాపుట్ చూడాలన్న కోర్కెను చంపుకున్నాడు. తను యెప్పుడూ అక్కడకు వెళ్ళకూడదు. వెళ్తే ఆ బుద్ధులే తనకూ అబ్బుతాయి. ఈ కొలాబ్‌నది దాటకూడదు. ఈ కొండమీది చెట్టుపేరు రాజ పొలమా చెట్టు అని పిలవాలి. తనను సోము గదబ అంటే చాలు.

భుజాన నాగలి వేసుకుని పోతులను అదురుకుంటూ మంగళ్ గదబ వచ్చాడు. వెంట చొంప వస్తోంది. ఊర్లోనికి వచ్చేసరికి చొంప ముందుకొచ్చి గబగబ పొయ్యి దగ్గరకు వెళ్ళింది. మండుతున్న కర్రలిస్తి లోనికి ఎగ తోసింది.

వేడినీటితో స్నానం చేశాకగానీ మంగళ్ గదబ మాటాడలేదు.

"ఎవరు మీరు?"

"మాది కొరాపుట్. నా పేరు నొటొబొరొ."

"ఎందు కొచ్చారు?"

"ఏదో వ్యాపారం చేసి కుటుంబాన్ని పెంచుకుంటున్నాను. రెక్కాడితేగానీ

డొర్కాడదు. ఈ ప్రక్కన బల్లా గ్రామం వుండికదా - ఆ వూర్లో రొబిగదబ వున్నా. నా దగ్గర అప్పు ఒక యేడాది తీసుకవెళ్ళి అన్న ప్రకారం యిచ్చేశాడు. మళ్ళీ యేడాది వచ్చాడు. అన్న ప్రకారం యిచ్చేవాడని పద్దుకూడా రాయించుకోలేదు. ఈ యేడాది తిప్పుతున్నాడు. నీ దగ్గరకెళ్తే న్యాయం దొరుకుతుందని ఆ వూళ్లో వాళ్లు చెప్పారు. అందుకే వచ్చాను."

మంగళ్‌గదబ సుక్కుర్‌ని కేకవేసి రొబి గదబను వున్నపాటున రమ్మనమని పంపించాడు. ఈలోగా నొటొబొరో తన కష్టాలెన్నో యేకరువుపెట్టుకున్నాడు. రొబిగదబ రాగానే మంగళ్.

"ఈ కొరాపుట్ బాబు దగ్గర అప్పుతీసుకున్నావా?"

"తీసుకున్నాను."

"ఇస్తానన్న వేళకుయివ్వకుండా ఎందుకు తిప్పుతున్నావు?"

"పంట మూడు నెల లుందనగా అప్పిచ్చాడు. వడ్డీ చోడి రూపంలో కొలవాలి. చోడి ధర పెరిగి పోయిందికదా! ఆ చోళ్ళు అమ్మితే అసలే వచ్చేస్తుంది. వడ్డీ కొలిస్తే మేమంతా పస్తుపడుండాల."


"నిరుడు నవ్వుతూ పుచ్చుకున్నాడు. నవ్వుతూ వడ్డీ కొలిచేశాడు. అసలూ యిచ్చేశాడు. అందుకే ఈ మనిషిని నమ్మాను. ఈ యేడు యిలా మారాడు. ఇది వీడి బుర్రలో పుట్టిన బుద్ధికాదు. ఎవరో నేర్పాడు" అందుకున్నాడు నొటబొరొ.

"ఎవడో చెప్పిన మాటలు విన్నావా?"

"అవును."

"మాట యిచ్చావు. అన్నమాట కాదని విలువ కాల్చుకుంటావా?" అందుకున్నాడు మంగళ్.

"మరి నా బాధలో?"




"బాధలు-బాధలని-ఒరే రొచీ-ముద్దితో ఎప్పుడు మాటాడటం నేర్చుకున్నావ్?"

"మూడు నెలల కివ్వవలసిన వడ్డీ, అసలుతో సమానం. ఇది అన్యాయం కాదా?"

"తీసుకున్నప్పుడు అలాగనిపించలేదురా? సంతలో బేరం కుదరకపోతే వది లేస్తున్నాంకదా! అన్నమాటకు బేరంపెట్టకురా! ఈ వాదన యెందుకులే! ఒక పెద్ద మనిషి న్యాయంకోసం నా దగ్గరికివచ్చాడు. అతను అన్నది నిజం అని ఒప్పుకుంటున్నావు. అంచేత అన్నట్లు యిచ్చే...."

రొబిగదబ మాటాడలేదు. "ఊరుకున్నావు. ఇస్తావా? లేదా?" రొబిగదబ దిక్కులు చూస్తున్నాడు. దానితో ఒళ్ళు మండి మంగళ్ చప్పున లేచి "రేపు ఈ పాటికి యివ్వకపోయావో నీ కలేజా తింటాను. వెళ్ళు." అంటూ అక్కడ నించి ఛరున వెళ్ళిపోయాడు. రొబి లేచాడు. నటొబొరొను 'లే' అన్నట్లు సైగ చేశాడు. లేస్తేయేం చేస్తాడోనన్న భయంతో అలాగే కూర్చుంటే.

"లే - పద - ఇస్తాను...."

"నిజంగా యిస్తావా?"

"ఇవ్వకపోతే మంగళ్ నా కలేజా తింటాడు. బొల్దా పద...." అంటూ కళ్ళెర్ర చేశాడు.

"నన్ను చంపవు కదా."

"నిన్నా? నిన్ను చంపితే నా పెళ్ళం-పిల్ల లందరి కలేజాలు మంగళ్ తింటాడు."

"ఏదో మాటవరస కన్నాడు."

"మంగళ్ దగ్గర ఒకటే మాట. గాలిలో అన్నం జరిపించి తినుతాడు. వాడికి వాడే సాక్ష్యం. కలేజా తింటాను అంటే, అనుకుంటే ఆ మనిషిని చంపి నిజంగా ఆ కలేజా తింటాడు."

"నేను మళ్ళీ బొల్దా రాలేను. నువ్వే పిలిపించు. పోనీ వడ్డీకొద్దిగా కొట్టేసుకో."

"ఏదీ కొట్టను. అన్నమాట ప్రకారం యివ్వకపోతే మంగళ్ నా కలేజా తింటాడు. రేపు తెల్లారే పంపించేస్తాను" అంటూ రొబిగదబ బొల్దా వేపు పోయాడు.

ఓ క్షణం నిల్చున్న నొటబొరొ దూరాన వున్న మంగళ్‌వేపు చూశాడు. మాట నిలబెట్టని వాళ్ళందర్నీ చంపి రక్తం తాగే పెద్ద పులిలా మంగళ్ నిల్చున్నాడు. దగ్గరకు వెళ్ళడానికి భయం వేసినా నొటబొరొ మెల్లగా కదలి అంతదూరంలో నిల్చొని

"నీ మేలు మరచిపోలేను...."

"నక్కలూ, యెలుగ్గొడ్లూ యిక్కడ పారిపోతాయి. మనుషులు పారిపోతులు కారు. ఎంచేత? మాటంటే మాటే!"

"కోపగించుకోవుకదా?"

"ఎందుకూ?"

"ఏమీలేదు - నీ రుణం యెలా తీర్చుకుంటాను.

"మేలు, రుణం.. ఏమిటీ? మనిషికి మనిషికి మధ్యలో ఈ చెడ్డ పదాలన్నీ వాడతన్నావు."

"పోనీ - యింద! ఈ పది రూపాయలతో.."

"తాగమంటావా? హా.... హా...." అదేపనిగా నవ్వి "ఇది యివ్వడానికేనా మావాను నేర్పుకున్నావు? మా జాస నేర్చుకొని మమ్మల్ని యింత నీచంగా అర్థం చేసుకున్నావా? ఈ కౌగి తం .... ఈ కౌగితం" అందుకుంటూ "మాకు ఈ కౌగితం అంటే విలువలేదు. చింపేను. కాని.... మీకు విలువుంది... తీసు కొమ్ము. ఈ కౌగితాలుఅప్పిచ్చి-మరిన్ని కౌగితాలు చెయ్యి-కాగి తాలతో ఈ శరీరం కాలదు బాబూ....రూపచ్చని చెట్లు కనిక రిస్తే కాలుతుంది! వెళ్లు.. వెళ్ళు ..."

ఆ ఎర్రబిడ్డ కళ్ళుచూసి నాటాదారా కదలకపోతే ఈ పులి మీద పడుతుందేమోనని గబగబ కదిలాడు.

## 3

నాటాదారా వెళిపోయినా, సోము మనసులో నాటాదారా చెప్పినవన్నీ తిరిగి బాధిస్తున్నయ్. ఆ రాత్రి అవే తలచుకుని చాల రాత్రి వరకు నిద్దర పోలేదు. కలలుకూడా గన్నాడు. అందులో నాటాదారా పెద్ద కొరలతో పరుగెత్తుతూ తన పూరి పేపు వచ్చేస్తున్నాడు. వాడి వెంట రావిగదబ నవ్వుతూ వస్తున్నాడు. తెల్లవారు ఝామునే తెలివి వచ్చేసింది. ఆ కల తలచుకుంటుంటే భయం వేస్తోంది. వాడికి వచ్చిన మంత్రాలు వల్లించుకున్నాడు. చుట్ట కాల్చుకుని "సాలాబ్" చెట్టుదగ్గరకు వెళ్ళాడు. ఎందుకో చెట్టు యెక్కా బుద్ధి పుట్టడంలేదు. ఓక్షణం చెట్టు మొదట్లో కూర్చుని పైకి చూశాడు. కొమ్మలు పుష్టిగా లేవు. చెట్టుఒరిగినటు కనిపిస్తోంది. లేక తన దృష్టిలోపమా? నిదానంగా కందికి చూస్తే బయట పడ్డ చెట్టు వ్రేళ్ళకని పించాయ్. ఈ చెట్టూ తనలా ముసలిదై పోయింది. అటు పెళ్ళాం ఏం కోరకండానే తనకింద అంతసేవ చేసింది. పొలానికి పోయి పనిచేసేది. అవసరమైన కంప పుల్లలు పొయ్యికి తెచ్చుకునేది! వున్ననాడుయింత అంబలి కాచేది. లేనినాడు నవ్వుతూకూర్చునేది. తన కెటువంటి యిబ్బం దులు పెట్టలేదు. తను కోరుకున్నవి తనకు రుచించినవీ కొకొల్లలుగా పర్వతి దగ్గర వుండేవి. నమ్రతతో పాటు నమ్మకం, సేవ చేసి చెయ్యిచాపని అమృత హస్తంఆమెది. సేవకురాలిగా వుండి అవసరమైతే ఆజ్ఞాపించగల హక్కును వదలుకోలేదు. ఆపతి సాపతి వచ్చినప్పుడు చెయ్యి కాలినా కుండను పట్టుకుని, నిల్చో గలిగిన ధైర్యం ఆమెది. ఇక్కడా. అక్కడా అని కాదు దీనికీ దానికీ అని కాదు. అన్నిచోట్ల అన్నిటికీ తనకు అదే అయ్యింది.

అలాంటి "పర్వతి" తను వదిలిపోయి నట్లే - ఏం కోర కండా తన క్రింద సేవ చేస్తూ తన నింత వరకు బ్రతికిస్తూవస్తున్న ఈ సాలాబ్ చెట్టు తనను వదలిపోదుకదా?తను బుగ్గయ్యే వరకైనా యిది నిల్చుంటే ఏ నిందాపడకండా, ఏ అపోహలకీ తావివ్వకండా తను చచ్చిపో గలడు. ఇంతవరకు మచ్చ ఎరగని వాడు ఈ చివరిదశలో మచ్చతోపోతే మళ్ళీ జన్మలో ఒంటినిండా మచ్చల జబ్బుతో పుట్టానన్న నమ్మకం సోముకుంది.

చెట్టెక్కాక అదేంటో చెట్టు అల్లల్లాడిపోతుందనిపించింది. దీనికిగానీ ఏమైనా జబ్బు వచ్చిందా? శ్రమపడి సేవచేసేవాళ్ళు మౌనంగానే వుంటారు. తమ బాధలనుచాటుక తిరగరు. ఏదీ పుచ్చుకోకండా యిచ్చేవాడు. నవ్వుకుని యిచ్చినట్లే ఈ చెట్టు నిత్యం నవ్వుతుంటుంది. ఈ చెట్టు నవ్వేతియ్యని కళ్ళుగా మారి తనను పోషిస్తోందని సోము నమ్మకం. చెట్టు దిగాక మళ్ళీ ఆ వ్రేళ్ళు చూశాడు. అవి చూశాక అదేంటో గుండెలో చిన్న దడలాపట్టుకుంది. తను యిన్నాళ్ళు ఒకరిచేత వేలెత్తి చూపించకండా బతికాడంటే దానికి కారణం యిద్దరు. ఒకటి పర్వతి.


కల నిజమాయెగా! కోరిక తీరెగా!

*చూడండి! ఆనందించండి!!*

మా శుభాకాంక్షలందుకోండి::: 1977 మెడికల్ ఎంట్రన్స్‌లో మా కళాశాల నుండి ఎన్నికైన 159 మంది వివరాలను చూడండి.

| | | | | |
|---|---|---|---|---|
| 10004 | 10005 | 10022 | 10072 | 10127 |
| 10154 | 10184 | 10188 | 10199 | 10207 |
| 10221 | 10237 | 10290 | 10379 | 10561 |
| 10562 | 10682 | 10684 | 10688 | 10695 |
| 10811 | 11133 | 11268 | 12026 | 12027 |
| 12047 | 12072 | 12116 | 12318 | 12409 |
| 12428 | 12443 | 12446 | 12683 | 12834 |
| 12913 | 12985 | 14023 | 14054 | 15378 |
| 15568 | 15586 | 15589 | 16254 | 16525 |
| 16551 | 16666 | 16804 | 19066 | 19299 |
| 19807 | 21280 | 21364 | 21369 | 21444 |
| 21604 | 21660 | 21665 | 21688 | 21696 |
| 23034 | 23040 | 23067 | 23113 | 23129 |
| 23167 | 23186 | 23224 | 23241 | 23265 |
| 23266 | 23267 | 23283 | 23316 | 23319 |
| 23328 | 23415 | 23434 | 23443 | 23460 |
| 23484 | 23654 | 23833 | 23847 | 23867 |
| 23874 | 23922 | 23992 | 26004 | 26008 |
| 26036 | 26086 | 26093 | 26106 | 26134 |
| 26139 | 26162 | 26184 | 26202 | 26210 |
| 26218 | 26229 | 26240 | 26272 | 26323 |
| 26327 | 26329 | 26331 | 26345 | 26359 |
| 26363 | 26379 | 26414 | 26473 | 26509 |
| 26522 | 26526 | 26578 | 26581 | 26587 |
| 26602 | 26609 | 26642 | 26681 | 26763 |
| 26770 | 26793 | 26815 | 26871 | 26876 |
| 26947 | 26965 | 27067 | 27103 | 27186 |
| 27187 | 27194 | 27241 | 27280 | 27327 |
| 27368 | 27411 | 27413 | 27418 | 27609 |
| 27624 | 27665 | 27670 | 27800 | 28019 |
| 28060 | 28093 | 28112 | 28352 | 30127 |
| 30140 | 30165 | 30416 | 30558 | |

స్థాపితం : 1957

ఫోన్సు : 20917, 21192, 21545.

# రవి కళాశాల

బ్రాడీపేట—గుంటూరు-2 (ఆం. ప్ర)

C. V. N. ధన్ M.A.
డైరక్టర్

C. ఝాన్సీలక్ష్మీబాయి M.A, M. ED.
ప్రిన్సిపాల్

పోయి సోకంతో నింపిన కడుపుకు ఈ చెట్టు తియ్యని కల్లుతో నింపి ఓదార్చి తనను బతికించింది కదా! ఇలాంటి చెట్టు పోతే యింక తన శోకం రెండు రెట్లవుతుంది. శోకంతో నిండిన కడుపు చోళ్ళు బొక్కితే నిండదు. మనిషి దుఃఖం మరిచి పోడానికి యేదో ఒక తీపిది కావాలి. ఈ ముసలి కాలంలో బ్రతుకుతూ తను తీపిని సృష్టించుకోలేడు. ఏదో తృప్తి కొంత కాలం తన శోకాన్ని ఆపుతుంద. ఆ తృప్తి తన కెప్పుడొస్తుంది?

తనకు పుట్టబోయే మనుమడి తొలి స్నానం. తను ఇచ్చే తియ్యని కల్లుతో జరగాలి. అంతవరకైనా ఈ చెట్టు మిగిలితే తన మనుమడికి స్నానం చెయ్యించా నన్న తృప్తితో చెట్టు పడిపోయినా కొంతకాలం మనసు కట్టుకునేవాడు. ఈ చెట్టు అంత వరకు పడిపోకండా చూడు దేముడా అని మ్రొక్కుకున్నాడు. అలా నిల్చొనే చెట్టుకొక మ్రొక్కు మొక్కి, నాలుగు వేపులా ప్రదక్షిణ చేసి మళ్ళీ మొక్కాడు. తలెత్తి పొద్దుకు మొక్కాడు, ఆపద మొక్కులు వినే వాడు కాబట్టే దూరాన్నున్నా యెలుగిస్తున్నాడు. ఈ చెట్టును పెంచుతాడు. తననూ పెంచుతాడు అనుకుని ధైర్యంతో కల్లుకుండను పట్టుకుని తిన్నగా నీటి జల దగరకు వెళ్ళి పళ్ళు తోముకున్నాడు. అలవాటుకొద్దీ నాలుగడుగులు కొరాపుట్ చెట్టువేపు వేసి ఆగి "అక్కడకు వెళ్ళకూడదు. అక్కడకు వెళ్తే కొరాపుట్ కనిపిస్తాది. అటు వేపునించి వీచేగాలి తగుల్తాది. ఆ గాలి తెలియకయిన్నాళ్ళూ పీల్చాను. తెలిసి పీలిస్తే ఆ అనుమానాలు, ఆ కోపాలూ, ఆ తాపాలూ, ఆ బుద్ధులే అబ్బుతాయి....బుగ్గయ్యేలోగా ఆ వూరి ముఖం చూడను. ఆ గాలి పీల్చను...." అంటూ తిన్నగా యింటికి పోయాడు. రేపు సంతఅని గుర్తుకు వచ్చింది. కావలసినవే వున్నాయి చెప్మాఅని ఆలోచిస్తే యింత వుప్పు, అన్ని మురలు తెచ్చుకుంటే చాలు. ఇంట్లో చోళ్ళు, సామలు అప్టేలేవు. నూనె గింజలు ఆనాడే యిచ్చి, గుడ్డ పాతలు కొనుక్కున్నాడు. వర్షాలొస్తున్నాయ్. గొడుగు చిరిగిపోయింది. కొత్తది తెచ్చుకోవాలి. ఈ కల్లు రేపటికి కాస్త పులుస్తుంది. దానిలో రేపటి కల్లు కలిపితే మజాగా వుంటాది. సంతలో కల్లు యిచ్చి తాటాకు గొడుగు, యింతవుప్పు, మురీలు తెచ్చుకోవాలి. అందుకే మనసు కట్టుకుని కొద్దిగా తాగాడు.

ఆ వేళే వూరంతా రావిచెట్టు క్రింద మూగారు. ఈ రావిచెట్టు క్రిందే పలక రాళ్ళున్నాయ్. ఈ వూర్లో తరతరాలుగా వచ్చిన వాళ్ళ ఆత్మ లన్నీ ఆ రాళ్ళలో వున్నాయని వాళ్ళ విశ్వాసం. వాళ్ళకు వేరే దేవతలు లేరు. చచ్చిన వాళ్ళంతా దేవతలే. చచ్చిన వాళ్ళంతా చార దేసి కళ్ళతో యిప్పుడు చూడలేకపోయినా. మిగిలిన వాళ్ళను మహిమతో కాపాడుకుంటారని వాళ్ళ నమ్మకం. వాళ్ళు, ఆ చెట్టుక్రింద మనుషులూ నిద్రపోతారు. పశువులూ నెమరు వేసుకుంటూ పడుకుంటాయి. అక్కడే జటలతో ఒక మనిషి నిల్చున్నాడు. భీకరంగా వున్నాడు. వాడు వీళ్ళ ఆచార్యుడు. కోడిగ్రుడ్డును అరచేతి మీద గిరిగిర త్రిప్పి.... "చూడండి-చూడండి" అని అరుస్తున్నాడు.ఆ తెల్లని గ్రుడ్డు పసుప పచ్చగా మారిందని అతగాడు అంటే మిగతా చూస్తున్న అందరి కళ్ళకీ అది పచ్చగా మారినట్లే కనిపించింది. పసుపు శుభం, నలుపు అశుభం, అంచేత ఈ ఏడాది చైత్ర పర్బఉత్సవాలు జరిపించవచ్చునని అతను తీర్పు ఇవ్వగానే, ఇంకే ఆటంకం లేదని అంతా వుత్సాహంతో గెంతుకుంటూ వెళ్ళి పోయారు. వెళ్ళిపోతూ ఆకాశాన అక్కడక్కడా అల్లుకుంటున్న మేఘాలవేపు, ఎగురుతున్న చిలకల గుంపును చూస్తూ ఆడంగులు కలసి పాడుతున్నారు. ఆ పాటతో గాలిలో తేమ నిండిపోయి ఆ గాలి శరీరాలకు తాకి ఆహ్లాదాన్నిస్తోంది. అప్పుడే వూరు వూరంతా తోరణాల సంరంభంతో మురిసిపోతున్నట్లయి పోయింది.

సాయంత్రం వరకూ యెలాగో సమత ముండి పర్బత్ యెక్కకుండా సోము మనసు కట్టుకున్నాడు. యెక్కబోతే ఏదో తప్పుచేసినట్లనిపించి సాయంత్రం నాలుగడుగులు వేసి ఆగాడు కొరాపుట్ చెట్టు


ఆంధ్ర సారస్వతలోకానికి అపూర్వ కానుక

ఆంధ్ర శబ్ద రత్నాకరము

సంకలనకర్త : కీ. శే. చెలమచర్ల రంగాచార్యులుగారు
రీడరు, ఉస్మానియా విశ్వవిద్యాలయము.

మరే నిఘంటువులోలేని ప్రణాళికతో సంస్కృత, ప్రాకృత, తమిళ, కన్నడ, హిందీ, ఉర్దూ ప్రకృతులు చూపబడిన ఏకైక నిఘంటువు.

3 సంపుటములుగా ముద్రింపబడినది.

ఒక్కొక్క సంపుటము వెల రు. 40/-

3 సంపుటములు ఒకేమారు కొనువారికి మాత్రం రు. 80/- లకే లభిస్తుంది.

షరా :- ఈ సౌకర్యం 1977 డిశంబరు ఆఖరువరకు మాత్రమే. గ్రంథాలయములు, భాషాభిమానులు ఈ అవకాశం వినియోగించుకొన గోరుచున్నాము.

ప్రకాశకులు :
వేంకట్రామ అండ్ కో.,
విజయవాడ-హైదరాబాదు.

## చిటుకులు:

# అప్పు కవీయం

అప్పుల్లో కొన్నే బలిసి వచ్చేవి
అధికం—అప్పారావు జేబులో నవిసి చచ్చేవి
అరుదైనా వుంటాయి—యిచ్చి మరచేవి
అప్పైవి—ఎప్పుడడిగినా "రేపే" యిచ్చేవి.

—భండారు పర్వతాలరావు

వేపు చూడడానికి మనసు పుట్టడం లేదు. ఐనా మరి నాలుగడుగులు వేశాడు. అలా అడుగులు వేసుకుంటూ కొండ శిఖరానికి యెక్కకుండా ఒక చోట కూర్చుని తన వూరి వేపు కూర్చున్నాడు. పడమటి ఆకాశం యెర్రబడింది.

ఆ వెలుగులో అటువేపునించి వస్తున్న మనిషి దగ్గరకు వచ్చే వరకు పోల్చుకో లేదు. వాడు మరెవడోకాదు – రొబిగదబ. బహుశః కొరాపుట్‌నించి వస్తున్నాడేమో? తన కొడుకు ఇంటివేపు వెళ్తున్నాడు. అంతా ఇచ్చుకున్నానని చెప్పడానికి వచ్చుంటాడు. వాడు ఆ వూరి గాలి మోసుకొచ్చాడు. నా కొడుకు యింట్లో ఆ గాలి వదలి ఎలిపోడు కదా – రాత్రికి గుగ్గిలం పొగ వెయ్యమని చంపతో చెప్పాలి. చీకటి పడుతుండగా అలా రొబి వెళిపోతున్నా తను పలకరించలేదు. చీకటిలో ఎన్నెన్నో తలపులు వచ్చాయ్. పైన ఆకాశం రాను రాను చుక్కలతో చిక్కబడి వెలిగి పోతోంది. కాళ్ళూ, చేతులూ విరుచుకుని ఆవులింతలు తీశాడు. చుక్కల్లాంటి తలపుతో ఆకాశమంత మనిషిగా మారినట్లు ఒక్క గావుకేక వేశాడు.

"నేనూ చైత్ర పర్వాన పుట్టాను. నా మనుమడు చైత్ర పర్వాన పుట్టాడో.. డో."

కొండమీద రేగిన కేక లోయల్లో ప్రతి ధ్వనించింది. ఆ ధ్వనిని అందుకోడానికి కొండ దిగిపోయాడు. మెల్లగా కొడుకు పాకవేపు వెళ్ళాడు—కోడలి పురిటి నొప్పులు వినిపిస్తాయేమోనని. అదేమీలేదు. బుడ్డీదీపం దగ్గర మొగుడూ, పెళ్ళాలు పుట్టబోయే గిత్తడు గురించి హాస్యాలాడుకుంటున్నట్లుంది. పక పక నవ్వుకుంటున్నారు. ఆ నవ్వు అక్కడే ఆగిపోకుండా ఆకాశానికెగిరి, చుక్కల ముఖాలకు అంటుకుంటోంది.

సంతోషంతో యింటికి వచ్చి చొరబడ్డాడు, తనూ మంగళ్ పుట్టే ముందు పర్బతితో యిలాగే హాస్యాలాడేవాడు. ఇలాగే నవ్వుకున్నారు. ఈ వూర్లో యేదీ మారలేదు. ఈ పాకలూ అలాగే వున్నయ్. ఈ దీపాలూ మారలేదు. ఆచారాలు మారలేదు. ఆదితప్పలేదు. వాళ్ళ అపురూపమైన నవ్వులు అంత అమాయకంగా, పవిత్రంగా వున్నాయి. అందుకే ఈ వూరిమీద పడడానికి అడవి జంతువులక్కూడా పక్కబెదురు....!

ఉదయమే లేచి మామ్మూలుగా కల్లుకుండ తీసుక వచ్చాడు. జుత్తుకి నూనె రాసుకున్నాడు. ఒంటికి నూనె రుద్దాడు. బదులు. గావంచా కట్టుకున్నాడు కావిడితో సంతకి బయలుదేరాడు. కొబ్బరి సెగలా యెండ తగులుతోంది. భుజం మీద కావిడకొయ్య చర్మాన్ని నలగ్గొట్తోంది. అక్కడక్కడా ఆగి "దుమ్మురిపుట్టు" సంత స్థలం చేరేసరికి ఎండ వెర్రెత్తిస్తోంది. ఎండ ఎప్పుడు వెర్రెత్తిస్తుందో చల్లార్చడానికి చినుకులు పడ్తాయని వీళ్ళనమ్మకం. ఆకాశంవేపు చూశాడు. "అదిగో" అని అరచాడు.

"ఏమిటి?" అడిగా డొకడు.

"ఆ తెల్లటిది—ఈ ఎండ తగిలి నలుపెక్కిపోదా?" అన్నాడు.

"దానిమాటకేంగానీ - ఎండ - ఎండ - ఎప్పుడూ యెండే. అందుకే ఈ యెండ ఈ ప్రాంతాన తెల్లతొక్క లేకండా చేసేసింది!"

"ఇదెవడు? తొక్క గురించి అంటున్నాడు. ఎక్కడినించి వచ్చాడు? తెల్లతొక్కకి అంటుకుని వున్న మాంసం, నల్లతొక్కకి అంటుకుని వున్న మాంసం వేరు వేరుగా వుంటుందా? రక్తంలో రంగులు వేరా? వీడెవడు? ఎవడో అటు కొరాపుట్ వేపు పోతున్నాడు? వీడూ కొరాపుట్ మనిషిలా వున్నాడు-వాడివేపు కళ్ళప్పచెప్పి గట్టిగానే.

"ఇక్కడా వర్షాలు పడ్తాయి. ఇక్కడా చలేస్తుంది" అంటే.

"ఏమిటి ముసలోడా! ఎవరితో అంటున్నావ్?" అని ఎవరో అందుకున్నారు.

"పట్నం మనిషి. తెల్లతొక్కకి వెతుక్కుని ఈ సంతకి వచ్చాడు. నీకు తెలీదా? అక్కడ...."

"ఎక్కడ?"

"కొరాపుట్‌లోను -ఒకడు బతకడానికి, యింకొకడు కుల్లి నవ్వాలట."

"అలాగా...." అంటూ వాడు వెళిపోయాడు. సంత రానురాను ముమ్మరంగా సాగుతోంది. నలుమూలల నించి రంగు రంగు చీరలు కట్టుకుని ఆడవాళ్ళు నెత్తిన బుట్టలు పెట్టుకుని వస్తున్నారు. కొందరు కట్టిన చీర కొంగులనే ఉయ్యాలలు చేసుకుని చంటిపిల్లలతో వస్తున్నారు. ఆడంగుల అదృష్టమంతా అవయవాల సొంపుతో నిండింది. కట్టిన ఎర్ర చీర, నల్లని మెట్టలోపెట్టిన ఎర్రని జీలుగు పువ్వు, మరింత ఎర్రగా కనిపించడానికి కారణం- ఆ ఆడవాళ్ళ శరీరంలో ప్రవహిస్తున్న చిక్కని రక్తం! ఎండ ఎదుగుతున్నకొద్దీ జన సమూహం చిక్కబడుతోంది. బట్టల దుకాణాలొక ప్రక్క! ఉడకేసిన కందమూలం దుంపలొక పరసలో చీపుర్లు-చింతపండు యింకోవేపు. అద్దాల దువ్వెనలు, పూసలపేర్లు మరోప్రక్క. కల్లు యిచ్చి తాటాకుల గొడుగు ముందు కొనుక్కుని సోము గొడుగును నెత్తిమీద వేసుకున్నాడు. తల కాస్త చల్లబడింది. ఉప్పు, మురలూ మిగతా కల్లు ఇచ్చి తీసుకున్నాడు. కాస్త పొద్దు వాలాక కదలిపోదామని, అంతకుముందే తీసుకున్న కందమూలం దుంపలు తిని మంచినీరు తాగాడు. శక్తి వచ్చింది. సంతలో మళ్ళీ పడ్డాడు. కనిపిస్తున్న ఆడాళ్ళతో చిన్న నవ్వుతో ఏవో చెణుకులు విసురుతున్నాడు. తెలిసిన మనిషి కనిపిస్తే "కొరాపుట్ గురించి తెలుసా?"

"నీకేం తెలిసింది?"

"అక్కడ మనిషి మనిషిలా మెసిలితే బతకలేడట."

"నీలాంటి మూతి పండిన ముసలోడికి ఏది ఎలాగ పోతే యెందుకులే...." అని వాడు కదలిపోయాడు.

సోముకు ఈ జవాబు బాధ కలిగించింది ముసలాడికి అనడానికీ, బతకడానికీ హ స్త లేదా? పోనీ ఏ ఆడమ్మతో చెప్పుకుంటె నెయం. వయసులో పుబికిపోతూ వయా రంగా వస్తున్న ఒక అపురూపమైన ఆడ దాన్ని ఆపి "కొరాపుట్.... అక్కడ ఆడ దానికి సేసిన అన్నాయంతో, బుర్ర గో స్తున్నారు...మన రాజ్యంలో యిలా గెప డైనా జరిగిందా?"

"అలాగ.... అక్కడ పప్పు దొరుక తాదట" అందుకుంది యింకో యిల్లాలు "అక్కడ పప్పు దొరుకుతాదని అంబలి వున్న మన వూరు వదలి వెళ్తావా? అక్కడ ఒకరి కొంగులో బంగారం మూ కట్టి యింకొకరి కికుమ్మురాం సేసేస్తారు అంతా మాయ-అంతా మర్మం. అక్కడ కెప్పుడూ ఎల్లక."

"అక్కడే మనుషులు బాగా బతుకు తున్నారు." ఇంకొకడు చేరి అందు కున్నాడు.

"అబద్ధం ఆడుతున్న నోటితోనూ. అన్యాయం పేస్తున్న సేతులతోనూ, ఆకా శానికి అంటుకున్న ఆశలతోనూ బతుకుతే ఆడిది మనిషి బతుకేనా?"

"అలాగ బతికినోలకే అక్కడ జరుగు బాటట. మాట తప్పని వాడికి అక్కడ సోటునేదు....ఎప్పుడో యెల్లు-సూడు"అని అంటూవాడు-పోతుంటే!

"నేను వెళ్ళను-రా ఇదిగో ఈ ఒంటిలో వెంట్రుక కూడా అక్కడకు వెళ్ళదు" అని అరుచుకుంటూ కదలుతుంటే-

"సోము తాతా- అలాగరుస్తున్నా వెందుకూ?"

"ఎవరు?"

"నేను నాటొబొరొ...."

"నివ్విక్కడ కెందుకొచ్చావ్?"


"వ్యాపారం...."

"నివమ్ముతున్న సామానులు ఈ సంతలో వున్నాయా?"

"అమ్మడానికి రాలేదు. కొనడానికి వచ్చాను."

సోము నిట్టూర్చి నిల్చుంటే వెనుకనించి కొబిగదబ వచ్చాడు. సోము వేపు చూడ






కండానే నొటాబొరొతొ "బేరం కుదిర్చే కాను – పద పద."

"ఒరే రొబి" అరిచాడు సోము.

"ఏం?"

"నివ్వు, నీపీక కోసినోడి వెంటే వర్తా వురా."

"మేం కలిసిపోయాంలే."

"వీడికి దలారిగా తయారయ్యావురా?"

"ఏం? నా కలేజా తింటావా?"

"ఆ గదబ పేరు తీసేరా"

"నివ్వు కలేజా తింటానన్నా తినలే వురా, అలా తిన్నోడు నీ కొడుకు. ఆడైనా అలాగ మడి కట్టుకుని యెన్నాళ్ళుండిపోతాడులే."

"నీలాగ మారడు...."

"నీకేం తెలుసు – కొరాపుట్‌లో ఏమి టేమిటి దొరుకుతాయో?"

"నీ వూర్లో వున్న హాయి అక్కడెక్కడ?"

"హాయి.. మన పాకలు కొరాపుట్లో పందుల దొడ్లురా – మాట నిలకడ – నిజాయితీ అని మనం బతికిందానికి లోకం మన కిచ్చిందేమిటి? ఊర పందుల్లాంటి బతుకు, దొడ్లు-ఆ బురదలో దొడ్లు....అలా దొర్లుతుంటే దబ్బు దబ్బున నీకు తెలీకండా పది మంది కూడి కర్రల్తో బాది నిన్ను సంపుతారు కాల్చుతారు–ఆ మాంసం తింటారు. ఆ పంది బతుకు బతికే బదులు ఆ కర్రలు పట్టుకుని. పందిని కొట్టినవాడి బతుకు మంచిదికాదురా ఆ బతుకు కొరాపుట్ పెళ్ళు వస్తుంది. ఊఁ....అన్నావంటే యిప్పుడే తీసుకెల్తాను పద...."

"వద్దు. నివ్వు నన్ను తీసుకెళ్ళొద్దు" అని అరిచి నాలుగడుగులు వెనుకకు వేసి "కొరాపుట్‌నించి నివ్వు తిరిగి రావద్దు. ఆ విష పురుగులు బల్లాలో నాటావంటే....ఆ పురుగులు మా వెన్నునే పిండి పిండి చేసేస్తాయ్....వద్దు వద్దూ...." అని అరుస్తూ రాజు పొలమావేపు కదలిపోతుంటే అంతా చూస్తున్నారు.

అలా ఇంటికి పోయాక చతికిలపడ్డాడు. నీరసంగా వుంది. ఇలాంటప్పుడు కాస్త కల్లుంటే ఒళ్ళు నొప్పులు తగ్గేవి. రొబి గదబ గురించి విచారిస్తూ కూర్చున్నాడు. వాడు పెడదారి తొక్కి యెందరిని తొక్కించేస్తాడో? ఎన్ని జన్మల అలా యెందరో కాపాడుకునే వచ్చినఈ విలువల్ని కూల్చేడానికి ఒక్కడు చాలడా? వాడు కొరాపుట్‌లోనే వుండిపోతే బాగుండేది." అక్కడ వుండి నొటబొరొలాతయారయి తమ వూరినే దోచుకోడానికి రాడని యెలా అనుకుంటాను? అలాంటి వాళ్ళు వూర్లో వున్నా చిక్కే– కొరాపుట్లో వున్నా చిక్కే, పల్లెని నమ్మనివాడు పట్నాన్ని నమ్ముతాడా? దేన్నీ నమ్మనివాడు అడవిలో పులిలా మనుషుల్ని చంపి తినడా?"

అలా అనుకుంటుంటే చీకటి పడియింది. ఇన్ని మురీలు నములుతూ కూర్చుంటే ఎవరో తన ఇంటివేపు వస్తున్నారు. ఎవరు? రొబి గదబ. వస్తూ కాళ్ళ మీద సాష్టాంగ పడిపోయాడు.

"పెద్దవాడివి నీకేవేవో మాటలు అనేశాను."

సోము కాస్త తప్పుకుని "నివ్వు సేస్తున్న పనేం బాగులేదు."

"అన్యాయం సేసినోడు అంత హాయిగా బతుకుతుంటే సూడనేక – అక్కసుతో ఈ పని సేస్తున్నాను."

"నివ్వొక్కడివి సేస్తే గదబ కులం అంతా సేసినట్టే లెక్క."

"అదంతా మరిచిపో"

"ఎలాగ మరిచిపోనురా?"

"నీ కొడుకుతో చెప్పనని మాటియ్"

"అంత బయమా?"

"ఆడు కోపంతో నా కలేజా తింటానంటే – ఆ మాట అక్షరాలా నిలబెట్టుకుంటాడు."

"నీకు అన్నిటికన్నా పేణం తీపైతే చెప్పనులే."

"రక్షించావు. సూడు.. ఇది నా డబ్బుతో కొనుక్కున్న సరుకు. తొలిసారి మన సంత కొచ్చింది. నివ్వు చూడలేదా? ఆ మర్రి చెట్టు మూలను కొట్టు.. ఇద.." అంటూ గజుబుడ్డి అందించాడు. సంశయిస్తున్న సోమును బలవంతంగా "ఈ వేళ అరచి అరచి బాగా అలసిపోయావు? కొద్దిగా తాగు, రేపు నీ దగ్గర కల్లు యింత తీసుకుంటానులే.." అంటూనే రొబిగదబ ముసలాడి గొంతుకలో సీసాతో పోశాడు.

"చాలా ఘాటుగా వుందిరా.. ఇదెక్కడి సరుకు?"

"బాగుందా?"

"గొంతు కదిగాక బలే ఖుషుగా వున్నదిరా.. మరికాస్త పొయ్."

రొబిగదబ మరి కాస్తపోసి "మా వూరు వెళ్ళొద్దా? పోతాను...."

"ఉండు...." అంటూ లోనించి కల్లు కుండ తీసుకొచ్చి "ఇందులో కొద్దిగ పొయ్...." అందులో సీసాలో సగం పోసేసి....

"ముసలోడా? ఇప్పుడేనా తెలుసుకో– ఎక్కడేముందో?"

"ఆఁ....ఏమన్నావ్?" కాస్త మత్తుతో ముసలాడు అనగానే.

"ఇలాంటిది ఈ అడివి గ్రామాల్లో దొరుకుతాదా?"

"ఇది మన సంతలోని సరుకు కదా.."

"మన సంతలోకి నివ్వు తెచ్చావు కదా–పచ్చి కల్లు – అదే – అదే ఆ కంపు సరుకు– మనకి అదే.. అమృతం,, ఇది,"

"ఎక్కడిది?"

"కొరాపుట్ సరుకు. కొరాపుట్...."

అంటూ వెళిపోయాడు. ముసలాడు కాస్త కుండలోనిది వాసన చూశాడు. కంపు సేస్తున్నట్లు ముఖం పెట్టాడు. ఒక్కసారి "కొరాపుట్.... చీ.... ఛీ.... కొరాపుట్" అంటూ ఆ కుండను దభీమని ఎత్తి చెక్క ముక్కలు చేసేశాడు. నోటిలో వేలు కుక్కకుని బయటకు వాంతి చెయ్యడానికి పరుగెత్తాడు.

## 4

నాగరికతలో యింకా చైత్ర మాసంలో వున్న ఈ మానవులు చైత్ర పర్వ చేసుకుంటున్నారు. చైత్రంలో తొలిరోజు. రావిచెట్టు దగ్గర పూరి ప్రజ ఉదయమే గుమిగూడారు. రంగు రంగు చీరలు రెండేసి వెదురు బొంగులకు పరదాలుగా కట్టారు. దానికి పూల దండలను వ్రేలాడదీసి కొందరు వెదుర్లు పట్టుకున్నారు. డప్పులతో ముందు నిల్చున్నారు కొందరు. ఆడవాళ్ళు అదే పనిగా ఆకాశం వేపు చూస్తున్నారు. సుముహూర్తం – రంగుల పిట్టలు ఎగురుతూ పోతేనే వచ్చినట్లు. అంతవరకు ఎటువంటిగోల లేకండా అంతా నిల్చున్నారు. ఒక కమ్మని గొంతుక. చెయ్యి వుత్తరానికి చూపిస్తూ "అదిగో పిట్ట" అని రాగం ఆలాపించింది. ఆ గొంతుకలోని సొన్నాయి సౌరంతో మరికొన్ని గొంతుకలు కలవగానే వాద్య బృందంగా తయారయింది. ఆలయ జానపద సాహిత్యాన్ని ప్రవహింపజేసింది.

డప్పులు మ్రోగాయి. డప్పుల డమడమలు నడుస్తున్న వాళ్ళను వుర్రూతలూగించి గెంతించాయ్. ఆ గెంతిన కాళ్ళ లయబద్ధంగా పడటంవలన ఒక రీతిని సృష్టించుకుని నాట్యమైపోయింది.... నెల రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు నాందీ ప్రస్తావన. ఈ రోజు ఈ పర్వదినం నించీ పూర్లో సందడిగా వుంటుంది. పొలాలలో దున్నేవాళ్లు దున్నుతుంటారు. వేటకు వెళ్ళిన వాళ్లు తెచ్చింది పూరంతా తిండికి చాలు. వేట వెళ్ళిన మగాడు వుత్తి చేతులతో తిరిగిరాడు. వస్తె ఆడంగులే వాడిపై చీదరించుకుని చిన్నబుచ్చుతారు. కొండపైకి పుల్లల కోసం వెళ్ళిన ఆడవాళ్ళు జంట జంటలుగా పాడుకుంటున్నారు. నెత్తిపై కర్రల మోపుల బరువును కమ్మని సంగీతం సగం భరిస్తోంది. ఈ కమ్మని రాగాలు సూర్యుని వేడి కిరణాలలోనికి దూసుకుపోయి చల్లారుస్తున్నాయ్. పొద్దు తిరిగేసరికి ఆకాశంలో మేఘాలు యిటూ అటూ కదలి వాతావరణాన్ని ఆహ్లాదం చేస్తున్నాయి.

ఊరికి వచ్చే త్రోవలో ఆడంగులు గుమిగూడారు. వాళ్ళకు పెద్ద దిక్కులా సోము నిల్చున్నాడు. పచ్చకోక కట్టుకుని పలక బారిన జామికాయలావున్న యౌవ్వని త్రోవకు అడ్డంగా నిల్చుంది. ఇటుప్రక్కా అటుప్రక్కా గొలుసులో లింకుల్లాంటి దృఢమైన అవయవాల బింకంతో నిల్చున్నారు మరో పదిమంది. త్రోవనపోయే వాళ్ళను అడ్డి పాటలుపాడి ముఖాన చందనం బొట్టుపెట్టే కట్నం యిస్తేగానీ వదలరు. ఎందరో వస్తున్నారు. అన్నీ తెలిసిన ముఖాలే. వాగ్దానాలు పుచ్చుకుని వదిలేస్తున్నారు అతివలు. అంతదూరంలో కొండ త్రోవలో పడివస్తున్నాడు. వాడినడకబట్టే సోము పోల్చేశాడు. "అదిగో ఆ వస్తున్నాడే-వాడు-ఆ బొల్లా మనిషి. వాడు కొరాపుట్ పోతున్నాడు. వాడ్ని వదలకండి. అక్కడకుపోయి మనజాతి పరువుతీస్తాడు" అని ముందుకుపోయి చెట్టుక్రింద నిల్చున్నాడు. వీడు మెల్లగా అంటే. వాళ్ళు గట్టిగా పట్టుకున్నారు. చెట్టా పట్టా లేసుకుంటూ వాడికి త్రోవ ఇవ్వలేదు.

"ఏగం ఎల్లాలి తోవకదలండి" అన్నాడు రొబిగదబ.

"ఉహుం...."

"ఇదిగో...." బనియాను జేబునించి రూపాయి కాగితం తీసి చూపించాడు.

"హుం...."

"ఇంకెంత కావాలి?"

"ఉహుం...."


జేబునించి ఐదు రూపాయల కాగితం తీశాడు.

"ఉహుం...."

రొబిగదబకు కోపం వచ్చేసి ఆడవాళ్ళని

దీపావళి శుభాకాంక్షలతో!






తప్పించుకుని ప్రక్కనించి పరుగెత్తుక పోతుంటే అంతా ఒక్కుమ్మడిగా ఏవేవో నిష్ఠూరాలు మాటాడేస్తుంటే సోము అడ్డుకుని వాడి బనియాను పట్టుకున్నాడు.

"వదులు" అరిచాడు రొబి.

"కొరాపుట్ కేన్నా" అరిచాడు సోము.

"నా యిష్టం వచ్చినచోటుకు పోతాను".

"బతికితే బొల్దాలో బతుకు."

"నా యిష్టం వచ్చిన దగ్గర బతుకుతాను."

"వెళ్ళిన వాడివి వెళ్ళు. తిరిగి రాక."

"నా యిష్టం."

"అక్కడనించి ఆ విషపురుగులు మోసుకొచ్చి మా మధ్య నాటుతావు."

"వాళ్ళిక్కడకు రాలేదు. నే నిక్కడనించి మంచి పురుగులు తీసుకెళ్ళి అక్కడ వదుల్తానులే...."

"మన మంచి పురుగులే ఆలికి విషపురుగులుగా కనిపిస్తాయిరా రొబీ. ఉండిపోతే కొరాపుట్‌లో వుండిపో - మరి రాకు. వచ్చావో ఈ తోవంట బొల్దా పోలేవు."

"నా కలేజా తింటావా?"

"అంతపనీ సెయ్యనివ్వక."

"నా కలేజా తినడానికి నొటాబొరొ వచ్చాడు. ఆడి కలేజా తినకండా నా కలేజా తింటానన్నాడు నీ కొడుకు. అదీ నాయం! ఎళ్ళెళ్ళు! నా కలేజా తింటాడట!" అంటూ ముసలాడ్ని తోసేసి ముందుకు పోతుంటే ఆడవాళ్ళు అయ్యో కుయ్యో అని ముసలాడిని లేవనెత్తారు.

"సంతలో దలారిగా వుండి - మా జాతి కలేజా కోసి కొరాపుట్ మనిషికి అప్పచెప్పుతున్నావురా - ఇంకెంత కాలం సేస్తావు? ఉండు - ఉండు...." అంటూ అరుస్తుంటే రొబిగదబ పరుగు నడకలతో పోయాడు.


చైత్ర పర్వపు తొలిరోజున యిలా అవమానం గుర్తైనందుకు సోము అలా రావి చెట్టు కిందే కూలబడిపోయాడు. అట్టడుగున వున్న అన్యాయం పుట్ట గొడుగుల్లా మొలిచిపోతోంది. దాన్ని ప్రజ అప్యాయంగా తింటున్నారు. అన్యాయపు కూడు. అబద్ధం ఆడే నోటినించి నింపుకుని పెరిగే మనిషి ఈ రావి చెట్టులా ఎలా పెరుగుతాడు? అలాంటి మనిషి తుప్పలా పెరిగి పాములకు చోటిస్తాడు. ఏమిటో రంగులు పులుముకుని లోకం మోసపోతోంది. అంతామారి తల్లకిందులై పోతోందని అలా అక్కడే సంధ్యపడ్డ వరకూ కూర్చుంటే గాలి వీస్తోంది. ఆ గాలి కొరాపుట్ వేపు నించి వీస్తుంటే లేచాడు. ఈ గాలి వెర్రిగాలై తోసేస్తోంది. అప్పటికే ఆడంగులు పొయ్యిల్లో అగ్గివేసుకోడానికి పోయారు. ఆవులూ. గేదెలూ వూరు చేరుకుంటున్నాయి. నడుస్తూ కొండవేపు చూశాడు. మర్రిచెట్టు కొమ్మల కదలిక కనిపిస్తోంది. ఆపైన ఆకాశంలో మేఘాలు చిందరవందరగా ఒకదానిలో ఒకటి చొచ్చుకపోతున్నాయ్. అవి కొరాపుట్ వేపునించే కదలుతూ వస్తున్నాయ్. ఇంత వేగిరం మారిన వాతావరణాన్ని నమ్మకూడదు. ఊరు దగ్గరౌతుంటే ఆ పచ్చ కోక కట్టుకున్న పసందైన పడుచు పరుగెత్తుకుని వస్తోంది - తన వేపే....!

"సోము తాతా.... నీకు మనుమడు పుట్టాడు."

ఒక్కగెంతు గెంతి "మనుమడే - హాఁ నాకు మనుమడే....!" ఒక్కసారి పులిలా ఒళ్ళు విదిలించి లబ్బినకడి....లబ్బినకడి.... అని సాముచేసి వూర్లోకి పరుగెత్తాడు. హాఁమనుమడు....అచ్చంగా వాడి అయ్యలాగే వున్నాడు. మంగళ్ ఎండప్పుడు పుట్టాడు. వీడు సాయంత్రం పుట్టాడు. మంగళ్‌కి వున్న కోపం వీడికుండదు. సాంతంగా చల్లని పొద్దులా వుంటాడు నా మనుమడు! మంగళ్ పుట్టిన తరువాత ఎండను మింగినవాన వచ్చింది కదా! వీడు గాలితోనే పుట్టాడు రొబిగదబలా గాలి దుమారం లేవదియ్యడుకదా?

గాలి రానురాను బలంగా వీస్తోంది. ఐనా పాక బయటే సంతోషంతో గెంతులు వేసుకుంటున్నాడు. చైత్ర పర్బ్‌లో శనివారం పుట్టాడు. వీడికి పేరేం పెట్టాలి? తన తండ్రి శనివారం పుట్టినా ఆ రోజుల్లోనే శని గదబ అనలేదు. వీడికేదో దేముడు పేరుపెట్టాలి. గాలి దేముడు పేరు పెట్టేస్తే? మారుతి గదబ అంటే?

సంతోషంతో కాళ్ళు ఒకచోట నిలవలేదు. రాలిన రెండు చినుకుల్లో గిరిగిరా తిరిగి తడిసాడు. గాలి వీచివీచి చిలికి చిలికి గాలివానైంది. కొండమీద కొరాపుట్ చెట్టే కాదు అన్ని చెట్లూ హోరుమంటున్నాయ్. కదలకుండా వున్నదిఒక్కకొండే. ఆకొండే రాజపొలమా గుడిసెలు గాలిగి యెగిరిపోకుండా మూడువేపులా అడ్డుకుంది. ఈ పర్బత్ మా పాలిట తల్లి కోడి" అని అరిచాడు. ఆ అరుపు తన చెవిదాటి బయటకు పోలేదు. "వచ్చే గాలివాన పొలంలో వడ్లు లేనప్పుడు వచ్చిపోనీ! నీటిలో ఎంత బాగా మట్టి నానితే అంత హెచ్చు పంట. నీటిలో నానిపోయి ముక్కు మూసుకునిచ్చేదేదీ పొలాల్లో ఇంకా లేదు" అందుకే మరి కాలు మీద కాలేసుకుని పాకలో కూర్చున్నాడు. తన మనుమడి తలుపే!



తనకు ఒక్కడై పోయాడు. మంగళకు ముందు, వెనకా లేరు. పోనీ నా మనుమడి తరవాత ఇంకొడైతే మాట సాయానికైనా వుంటాడు.

"నా కొడుకు మంగళది మండుతున్న గుండె మండుతున్న మంటమీద తడిమన్ను విసిరినా కాలి ఇటికై పోతాది. పులి కడుపులో ఏనుగు పుటదు. వాడి కొడుకూ వాడంతటి వాడై న్యాయం నిలపడానికి ఎదుటివాడి పచ్చనిచేలో మేస్తున్న గొర్రెల్ని నరికి రక్తం తాగుతాడు-కుమ్ముతున్న ఎనుబోతుతో పోట్లాడి చంపి వూరంతా మాంసం పంచుతాడు- నా కొడుకు - నా కొడుకు."

గర్వంతో సోముకు సగం రాత్రి వరకూ నిద్దరరాలేదు. ఈ తలపులు గాలి వానను మింగేశాయి. ఆలస్యంగా పడుకున్నా తెల్లారు ఝామునే మామ్మూలుగా తెలివి వచ్చింది. చుట్టకాల్చుకుని కూర్చోకుండా ఆ చుట్ట నోట్లో పెట్టుకునే కొడుకు యింటి వేపు వెళ్ళాడు. మనుమడి యేడుపు వినిపిస్తోంది. "ఇంకా గట్టిగా యేడవరా నా మనుమడా-ఎంత యేడిస్తే అంత బలం" అనుకున్నాడు. కొండ యెంత ఆదుకున్నా, వూర్లో ఆ పూరి గుడిసెల మీద తుంగ అక్కడక్కడా యెగిరిపోయింది. పాకల నాటి నాలుగడుగులు వేసి చూశాడు. తూరుపు ఆకాశం తెల్లగా వెలిగిపోతోంది. ఎక్కడా ఒక్క తెల్లని మబ్బుతునకైనా వెతికినా కనపడలేదు. అక్కడక్కడా విరిగిన చెట్లూ, కొండ చరియల్లో నించి జారిన రాళ్ళు త్రోవలో పడివున్నయి. "ఈ వేళ సగమే తాగాలి. ఈ వేళ మిగిల్చిందీ, రేపు వచ్చిందీ మనుమడి తొలి స్నానానికి సరిపోతుంది" ఒకే ధ్యాసంతో కొండ అంచున వున్న తన సొలాబ్ చెట్టు వేపు వెళ్ళాడు. చెట్టు కనబడలేదు. గాలివానలో తడిసి దాగుడుమూతలు ఆడుకొండా లేక తన చూపు మందమా? పెద్ద అంగలు వేసుకుంటూ వెళ్ళాడు. అంత ఎత్తూ నేలమీద శవంలా పడివుంది. అది చూసి తన పెళ్ళాం పోయిన క్షణంలో యెంత గావుకేక వేశాడో అంత కేక వేశాడు. ఓ క్షణం యేమీ కనపడలేదు. మరుక్షణంలో కళ్ళవెంబడి జలజలా నీరు కారుతున్నయి. చెట్టు మీద పడి భార్య శవం మీద పడి యేడ్చినట్లు గట్టిగా యేడుస్తున్నాడు. చుట్టుపట్ల యెవరూ లేరు. పొట్టను చీరి యెర్రని ముఖం చూపించి ఆ దృశ్యం చూసి గ్రహించిపోయి తెలతెలవారింది. [illegible]

ముక్కలై పడివుంది. డిప్పలాంటి కుండ పెంకులో కల్లుతో చేరిన నీరు నోటిలో వేసుకుని.

"ఇదే ఆఖరుది" అని ఏడ్చాడు.

"ఎన్నో గాలివానలతో పోట్లాడావు. ఈ ఒక్కగాలి వానతో ఓడిపోయావా నా "సొలాబ్" అని విలపించాడు.

"అవును. నాలా నా సొలాబ్ ముసలిదై పోయింది. ముసలివాళ్ళు యెంత సాహసించినా పులిలాంటి చావును గెలవగలరా?"

ఏమీ తోచక తనూ ఆ చెట్టులా కూలిపోయినట్లు కూర్చుండిపోయాడు. రోజూ తను ముఖం కడుక్కునే పళ్ళు తోముకునే ఏరు వర్షంతో బాగా పొంగింది. ఆ గలగల శబ్దం వినిపిస్తుంటే తన కళ్ళలో నీరూ జలజలా రాలుతోంది.

"నన్ను పోషించిన రెండూసరి. ఇంక నేనిలా బతుకుతాను? ఎందుకు బతకాలి?" అనుకుని ఇంకోసారి చెట్టంతా చేతితో తాకి

## దీపావళి పిండివంటలు

## దహీ బర్ఫీ

కావలసిన వస్తువులు :

ఒక కప్పు గోధుమపిండి, ఒక కప్పు తాజా గట్టి పెరుగు. మూడు కప్పుల చక్కెర. పావు వంతు కప్పు నెయ్యి, రెండు టీ స్పూన్లు కోకో, పావు కప్పు సన్నని జీడిపప్పు పలుకులు.

తయారుచేయు పద్ధతి :

గోధుమ పిండిని జల్లించి ఉంచుకొని ఆ పిండిలో చక్కెర, పెరుగు, నెయ్యి, కోకో వేసి కలిపి తరువాత దాన్ని అంతా ఒక మందపాటి గిన్నెలోవేసి పొయ్యిమీద పెట్టాలి. మంట మరీ ఎక్కువగాను, మరీ తక్కువగాను లేకుండా మధ్యరకంగా ఉండాలి. జీడిపప్పు పలుకులను ముందే వేయించుకొని ఉంచుకోవాలి. పదార్థం బాగా ఉడికినప్పుడు గిన్నె ప్రక్కలను విడిచి గిన్నె మధ్యకు వస్తుంది. అప్పుడు జీడిపప్పు పలుకులను వేసి కలిపి నెయ్యి పూసిన ఒక పళ్ళెం లోనికి పదార్థాన్ని గుమ్మరించాలి. ఆరిన తరువాత చదరపు పలకలుగా కోసుకోవాలి.

—లక్ష్మీదేవి ఎస్. యమ్.

ముద్దు పెట్టుకుని—ఆ ఆకులొకసారి కళ్ళ కద్దుకుని—

"ఇంత బతికిన బతుకూ సివరికి ఇంతే. ఏదైనా ఇంతే—ఎవరైనా ఇంతే. ఈ చెట్టుకూ మా జాతికీ లంకె! చెట్టు రొమ్ము కుడిచి ఈ చెట్టులాగే బతుకుతాం—ఇక బతకడానికి ఇంకొక చెట్టెక్కడ? కొత్తగా కాపురం పెట్టుకునే నలుగురింకా చెట్ల కోసం చూస్తున్నారా! నాలా దావుకు కాసుకునే వాడిక కొత్త చెట్టిస్తారా?" అనుకుని—

అలా వెళ్తూ.... వెళ్తూ.... ఆగి ముఖం కడుక్కున్నాడు. కల్లు బదులు నీరు తాగాడు. చల్లగా వుంది. శరీరం కూడా చల్లబడి చతికిలబడ్డాడు. ఏమి తోచలేదు. ఏం చెయ్యాలో తోచలేదు. ఈ గాలివాన యింకో రెండు రోజులు ఆలస్యంగా వస్తే తనకీ ఎగుబాటు వుండేది కాదుగదా! తన మనుమడి స్నానానికి తనే కల్లు ఇస్తానని వూరంతా చాటాడే? ఎక్కడనించి తెస్తాడు? ఎవర్నడిగితే ఎవరిస్తారు? రేపే మూడో రోజు. రేపు ఉదయమే వాడి తొలి స్నానం.

అలవాటైన కల్లు లేకపోగానే ఆకలేస్తోంది. ఒళ్ళంతా పీకేస్తోంది. మనస్సంతా మండిపోతోంది. లేచి నాలుగడుగులువేసి ముడుకులు పట్టుకుంటూ.

"ఇంకెంత కాలమో బతకను....ఎందుకు బతకాలి? ఎంతాగి బతకాలి?" అలా కూర్చుండిపోయాడు.

ఎదుగుతున్న యెండ అప్పుడే చర్రుమంటోంది. చెమటకారిపోతోంది. లేచాడు. కాలీడ్చుకుంటూ వూరివేపు నడిచాడు. ఎవరెవరో యేదేదో అడుగుతున్నారు. విననట్లే ముందుకు పోతున్నాడు. ఎవరితో చెప్పకూడదనుకున్నా రాత్రిసరికి ఊరంతటికీ తెలిసిపోయింది. ఒకరిద్దరొచ్చి విచారిస్తే ఒళ్ళుమండింది. సోము మనసులో యింకో ఆలోచనలేదు. వాడి ధ్యాసంతా మరుసటి రోజు మనుమకి తొలి స్నానం గురించే! తన ఊహలకు అడ్డొచ్చేవాళ్ళు రాక పెరగ్గానే ఇంటి లోపలికి పోయి తడక లాక్కున్నాడు. నేలమీద దొర్లుతున్నాడు. చీకటిపడ్డాక కాస్త హాయి అనిపించింది. చింతగిర్రుగియ్ మంటోందెక్కడో? తీతిగపిట్ట అరుస్తూ పోతోంది. లేచాడు. చీకటి. ఎదరగా వున్న పాకలే కనపడలేదు. ఏదో మరచినట్లు లోపలికి మళ్ళీ వెళ్ళాడు. బయటకు వచ్చాడు. అంతా తలుపులు వేసుకుని అప్పుడే నిద్దరపోతున్నారు.

తీతిగపిట్ట తిరిగి వచ్చింది. ఊరి మీద చుట్టూ తిరుగుతూ తన పాక మీద ప్రదక్షిణ చేస్తోంది. కాస్సేపు అపశకునం అనుకుని కూర్చుండిపోయాడు, తీతిగ కదలి అరుపు ఉత్తరం వేపునించి వస్తుంటే సోము దక్షిణ వేపు కదలిపోయాడు. కాస్సేపయ్యాక తిరిగి వచ్చినా నిద్దరపట్టలేదు.

ఇంకా చీకటిగా వుంది. ఒకరి ముఖం ఒకరికి కనిపించని చీకటి. చుక్కల వెలుగు మేఘాలలో మిళితమైపోయింది. కొడుకును తన సాలాబ్ చెట్టు కల్లుతో కడగాలన్న ఆతృతతో మంగళ్ వచ్చాడు. చెట్టు సగమెక్కేసరికి మేఘాలుకాస్త సడలి ఆసందునించి చుక్కలను చూడనిచ్చాయి. చుక్కల్లాంటి కళ్ళతో చూశాడు. గబగబ చెట్టుదిగి తొడ చరిచాడు.

"ఇది దొంగతనం. ఈ దొంగ కలేజా తింటాను" చీకటిలోనే అరచి యింటివేపు పరుగెత్తి పోయాడు. చీకటి యింకా సడలిపోలేదు. గగనం ఊపిరి బిగబెట్టినట్లు గాలి కట్టేసింది.

చీకటిలో రెండు కల్లుకుండలూ నిండుగా వున్నయ్. చప్పున ఒక మనిషి నల్ల మేఘాల్లో కదలిన మెరుపులా వచ్చి గబగబ సాలాబ్ చెట్టు ఎక్కాడు. రెండు కుండల్లో ఒక కుండ పట్టుకొని దిగాడు. అప్పటికి తూరుపు ఆకాశం కళ్ళు తెరవడానికి ప్రయత్నిస్తోంది. ఆ లేత వెలుగులో సాలాబ్ చెట్టుదరిలో నున్న తుప్పనించి ఒక మనిషి పులిలా వురికాడు. పదునైన కత్తితో ఒక్కపోటు ఆ చెట్టు దిగినవాని గుండెలో పొడిచాడు. వక్షాన్ని కడుపునూ తిన్నగాచీల్చి కలేజాతీసి నోటితోచప్పరించి వదేశాడు. పీకకోసి ఆ జుత్తును పట్టుకుని అదేపనిగా కొరాపుట్ వేపు పరుగెత్తాడు. కొలాబ్ నది దాటేసరికి తెల్లవారింది. ఒకసారి కళ్ళు మూసుకున్నాడు. ఆతలకాయను పట్టిన చేతిని వీపు వేపు పెట్టి యింకా అలా పరుగెత్తుతూనే వున్నాడు.

అలా అలా పరుగెత్తి అంత పొద్దెక్కేసరికి కొరాపుట్ పోలీసు స్టేషను ముందు పడిపోయి స్పృహతప్పిపోయాడు. డ్యూటీలో వున్న పోలీసు బేజారై యిన్స్పెక్టరు యింటికి పరుగెత్తాడు.

మంగళ్‌కి తెలివి వచ్చేసరికి చుట్టూ పోలీసులున్నారు. కాస్సేపు మాట పెగలేదు. తరవాత—

"దొంగ....దొంగ" అన్నాడు.

మరికొద్ది క్షణాలు పోయాక.

"కలేజా తింటానన్నాను....తిన్నాను."

"ఎవరిది....?

మా నాయన....సోము గదబ....సోమూ కొరాపుట్...."

"ఈ కత్తి గుండెలో నాటేముందు మీ నాయన అని పోల్చుకున్నావా?"

కాస్సేపు మాట పెగల్లేదు. తరవాత "హాఁ" అన్నాడు.

ఈ కొరాపుట్ వేపు చూడనంటే చూడనన్నట్లు సోమూ గదబ చచ్చిన కళ్ళు కూడా మూసుకపోయివున్నయ్. ★

